పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

చాన్‌బాషా, పి.యం.పి
మంగళం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ....
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా
భావించి పని చేస్తున్న
వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

అంబేద్కర్ సర్కిల్, ఆర్.టి.సి బస్టాండ్, శ్రీ కాళహస్తి
ప్రొ॥ కె. చక్రపాణి

తూర్పు ప్రజల పెద్ద దిక్కుగా 'ఎంజీఎం'

అన్ని రోగాలకు ఒక్క చోటే చెక్..! 24 గంటలూ అధునాతన అత్యవసర వైద్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తూర్పు మండలాల ప్రజలకు పెద్దదిక్కుగా నిలుస్తోంది పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. అత్యవసర వైద్యమంటే తిరుపతి, చెన్నై, బెంగళూరు లాంటి నగరాలకు పరుగులు తీయకుండా శ్రీకాళహస్తిలోనే అధునాతన వైద్యం అందిస్తున్నారు ఎంజిఎం వైద్యులు. శ్రీకాళహస్తిలో ప్రముఖ వ్యాపార దిగ్గజంగా ఎదిగిన ఎంజీఎం సంస్థ శ్రీకాళహస్తి ప్రాంత వాసులకు అన్ని రోగాలకు ఒకే చోట అత్యాధునిక అత్యవసర వైద్యాన్ని సైతం అందుబాటు ధరల్లోనే అందజేసేందుకు సంకల్పించి సఫలీకృతమైంది యాజమాన్యం. దాదాపు 14 విభాగాల్లో 24/7 నిరంతర సేవలందిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తోంది ఎంజీఎం ఆసుపత్రి. డాక్టర్స్ డే సందర్భంగా ఎంజిఎం ఆస్పత్రి గురించి కొన్ని విశేషాలు..

శ్రీకాళహస్తి- చెన్నై ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని విశాలమైన ప్రదేశంలో 2018 అక్టోబర్ 25న ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ చేతుల మీదుగా ప్రారంభించారు. శ్రీకాళహస్తి లాంటి చిన్న పట్టణంలో అత్యాధునిక వసతులు, వైద్యంతోటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించినప్పుడు వ్యాపారపరంగా పెద్ద సక్సెస్ కాదేమోనని..! చెవులు కొరుక్కున్నారు జనాలు. అయితే వాటన్నిటినీ పట్టించుకోకుండా తూర్పు మండలాల ప్రజలకు అందుబాటు ధరల్లోనే మెరుగైన, అధునాతన వైద్యం అందించడమే తమ సంకల్పమంటూ ముందుకు సాగారు అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు. శ్రీకాళహస్తి ప్రాంత వాసుల ఆశీస్సులతో వ్యాపార దిగ్గజంగా మారిన తాను ఉన్న ఊరికి తన వంతు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అంకురార్పణ చేసినట్లు ఆయన చెప్తుంటారు. వైద్యాన్ని వ్యాపారంగా చూడననీ.. తండ్రి ఆశయం మేరకు మెరుగైన వైద్యాన్ని పేదలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఎంజీఎం సంస్థల డైరెక్టర్ మయూర్ తెలిపారు.

ఎంజీఎం ప్రత్యేకతలు

కార్డియాలజీ అండ్ డయాబెటాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ మెడిసన్, ఎమర్జెన్సీ మెడిసిన్, క్రిటికల్ కేర్, ప్రసూతి అండ్ గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, ఫిడియాట్రిక్, నెఫ్రాలజీ, అనస్తీయాలజీ, రేడియాలజీ, ఫిజియోథెరపీ, డయాలసిస్, పాలీ ట్రామా కేర్ విభాగాల సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా లాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, అల్ట్రా సౌండ్, 2డీ ఎకో, ట్రెడ్మిల్ టెస్ట్, కలర్ డాప్లర్, నియో నెటల్, సిటీ స్కాన్, డిజిటల్ ఎక్సరే సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. మూడు లామినోర్ ఎయిర్ ఫ్లోర్ ఆపరేషన్ థియేటర్లు ఉండడం ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకత.

నిరంతరం ఉచిత వైద్యశిబిరాలు..

పేదవాడికి సైతం మెరుగైన వైద్యం అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న ఎంజీఎం ఆసుపత్రి గ్రామీణ ప్రాంతాల్లో, మురికి వాడల్లో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. తద్వారా రోగాలను ముందస్తుగా గుర్తించి తక్కువ ఖర్చుతోనే ఆరోగ్యాన్ని అందించడమే తమ లక్ష్యం అని చెబుతోంది. ఈ క్రమంలో శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరు పేట నియోజకవర్గాల్లో విరివిగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి ఎంతోమందికి ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి నయమయ్యేందుకు కృషి చేసింది. శ్రీకాళహస్తి ప్రాంతంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆస్పత్రి సంయుక్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు బాసటగా నిలుస్తోంది.

డబ్బు కాదు.. సేవ శాశ్వతం..

గుడ్లూరు మయూర్, ఎంజీఎం డైరెక్టర్

ప్రస్తుతం వైద్యం వ్యాపారమైపోయింది. పేదలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్షగా మారింది. సొంతూరి రుణం కొంతైనా తీర్చుకోవాలనే లక్ష్యంతో అత్యాధునిక వసతులతో కూడిన ఆసుపత్రిని ఇక్కడ నిర్మించాం. డబ్బు కాదు.. సేవే శాశ్వతమని ముందుకు పోతున్నాం. వ్యాధులను ముందస్తుగానే గ్రహించి వాటిని నయం చేసేందుకు క్షేత్రస్థాయిలో విరివిగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. తిరుపతికి ధీటుగా ఎంజీఎంలో అధునాతన వైద్యం అందుబాటులో ఉంది. తూర్పు మండలాల ప్రజలు ఎంజిఎం సేవలు వినియోగించుకోవాలి. వివరాల కోసం 7288877300, 08578-299992 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

SUBODAYA
RHEUMATOLOCY CENTRE
19-9-22/2 JAYA NAGAR, TIRUCHANUR MAIN ROAD, PILLER NO.7
RAMANUJA CIRCLE TIRUPATI - 702322499, 9391 344 644
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తిరుపతి మరియు రాయసీమలోనే మొట్టమొదటి రుమటాలజిస్ట్

COMMON DISEASES
- RHEUMATOID ARTHRITIS
- OSTEOARTHRITIS
- ANKYLOSING SPONDYLITIS
- PSORIATIC ARTHRITIS
- SYSTEMIC LUPUS ERYTHEMATOSUS (LUPUS)
- SCLERODERMA
- SJOGREN SYNDROME
- DERMATOMYOSITIS
- SYSTEMIC VASCULITIS
- TAKAYASU ARTERITIS
- FIBROMYALGIA
- MYOFASCIAL PAIN SYNDROMES,
- GOUT

TIMELY CONSULTATION & TREATMENT
PREVENT LONG TERM DISABILITY

UNCOMMON DISEASES
- BEHCET'S SYNDROME
- ADULT ONSET STILLS DISEASE
- INFLAMTORY BOWER DISEASE RELATED ARTHRITIS
- SARCOIDOSIS
- RELAPSING POLYCHONDRITINS
- SAPHE SYNDROME
- GRANULOMATOUS POLYANGLITIS (GPA)
- MICROSCOPIC POLYANGLITIS

Dr. P. DAMODARAM,
MBBS., M.D. Medicine (NIMS)
D.M. Rheumatology (NIMS)
Consultant Rhemotologist & Immunologist

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న సహచర వైద్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
దామినేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
తిరుచానూరు.

వైద్యవృత్తిని బాధ్యతతో నిర్వర్తించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

వైదో..... నారాయణనో హరి.. అన్నారు పెద్దలు. వైద్యులు దైవంతో సమానమని అర్థం. ఇతర వృత్తుల కంటే వైద్యవృత్తి ఎంతో బాధ్యతతో నిర్వర్తించాలి. ప్రపంచ దేశాల్లో ఎన్నో విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా వైద్యులు ఎదుర్కొన్నారు. వైద్యరంగంలో చోటు చేసుకున్న అనేక మార్పులను అవగతం చేసుకుంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. ప్రపంచాన్ని గడగడలాంటించి కరోనా పరిస్థితుల్లో కరోనా సోకిన రోగులకు వైద్యం అందించి అనేక మంది ప్రాణాలను కాపాడారు డాక్టర్లు. కరోనా విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నాం. వైద్య వృత్తిని ఎంచుకొని పనిచేస్తున్న డాక్టర్లుకు, మెడిసన్ చదువుతూ రానున్న కాలంలో డాక్టర్లు మారనున్న మెడిసన్ విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

డాక్టర్స్‌డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో పలు విషయాలు తెలియజేశారు. మత్తును కొనుగొనడంతో వైద్యరంగం రూపురేఖలు మారిపోయాయి. పూర్వకాలంలో శస్త్ర చికిత్సలు చేయాలంటే అత్యంత కష్టంగా ఉండేది. మత్తు మందు కనిపెట్టక ముందు శస్త్రచికిత్సలు చేసే పరిస్థితి లేదు. కొన్ని పరిస్థతుల్లో శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే రోగులకు ఇబ్బందికరంగా ఉండేది. ఐదేళ్ళ పాటు కష్టించి ఓ డాక్టర్ మత్తు మందు జూన్ 30న కనిపెట్టి జూలై 1 తేదీ ప్రపంచానికి పరిచయం చేశారు. దీంతో ప్రతి ఏడాది జూలై 1వ తేదీ డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం.

ఎంతో శ్రమిస్తేనే డాక్టర్ కాగలం...

డాక్టర్ కావాలంటే చాలా కష్టం. ఐదు సంవత్సరాలు ఎంబిబిఎస్ చదివి ఉత్తీర్ణలు కావాలి. మూడేళ్ల పాటు పీజి చేయాలి. రెండేళ్ళు సూపర్ స్పెషలిస్టుగా పనిచేయాలి. పదేళ్ల పాటు కష్టపడితే పరిపూర్ణ వైద్యులు అవుతారు. ఇలాంటి వైద్యుల వద్ద చికిత్స తీసుకోవడం మంచిది. అప్పుడే మెరుగైన వైద్యం అందుతుంది. అవగాహనలేని వైద్యులను ఆశ్రయించడం అవివేకం.

వైద్యరంగంలో వస్తున్న మార్పులు..

ఇది వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, టీచింగ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నడుస్తున్నాయి. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకే వైద్యుదలు వెళ్ళేలా ప్రభుత్వం 104 వాహనసేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. 108 వాహనాల ద్వారా అత్యవర వైద్యం అందించడం జరుగుతోంది. 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయడం జరుగుతోంది. ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించడం జరుగుతోంది. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతోంది.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నాయుడుపేట పట్టణ ప్రజలకు, మిత్రులకు,
తోటి వైద్యులకు, సిబ్బందికి,
డా॥ గౌతమ్ గారికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

యస్.కె.రబ్బాని
మల్లికా మెడికల్స్, నాయుడుపేట
డా॥గౌతమ్ MVS
ఓజిలి

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స డే సందర్భంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న
డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నాతోటి అధికారులకు, సిబ్బందికి,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ మహ్మద్ హమీద్
వైద్యాధికారి
పిచ్చాటూరు మండలం, తిరుపతి జిల్లా.

డా॥ బి. గాయత్రి
వైద్యాధికారిణి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
పిచ్చాటూరు మండలం, తిరుపతి జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
"ఆరోగ్యమే - మహాభాగ్యం"
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ ఎన్. వి. శ్రీకాంత్ బాబు
పశువైద్య శాఖ సహాయ సంచాలకులు,
శ్రీకాళహస్తి.

శ్రీ సప్తగిరి
మెడికల్ స్టోర్స్
అతిపెద్ద స్పెషాలిటీ రిటైల్ మెడికల్ స్టోర్
అన్నిరకాల మందులు నాణ్యమైనవి, సరసమైన ధరలకు లభించును.
స్విమ్స్ హాస్పిటల్ ఎదురుగా,
తిరుపతి. సెల్: 7997997115,
7997997118.

G. DAMODARA NAIDU
Cell: 93477 75477

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
RAYALASEEMA DRUG HOUSE
Critical Care, Cardiology, Gynecology Hormones available
పవిత్రమైన వైద్యవృత్తిలో పనిచేస్తూ....
ప్రజలకు తమ సేవలను అందిస్తూ...
వృత్తినే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
G. DAMODARA NAIDU
Cell: 93477 75477
Off: 093951 45725 Mob: 093951 45735
Ph: 0877-2284024, 2999996
20-03-124/6/A, Akkarampalli Road, Near Leela Mahal,
TIRUPATI, A.P.,
email: rayalaseemadrughouse@gmail.com

'శుభోదయ'లో నాణ్యమైన వైద్యసేవలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి: తిరుపతి ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అతితక్కువ ధరకు శుభోదయ హాస్పిటల్ అందుబాటులో ఉంచిందని, ఇక్కడ నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నామని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు పి.దామోదరం తెలిపారు. స్థానిక తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో కెనెడా నగర్‌లోని ఆ ఆసుపత్రి ప్రాంగాణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తిరుపతిలోని శుభోదయ రుమటాలజీ సెంటర్లో సహాయక, స్నేహపూర్వక సిబ్బంది ఉన్నారు. రుమటాలజీ అనేది కీళ్లవాతం, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఎముకలు,

డాక్టర్ పి.దామోదరం

జాయింట్, కండరాలు సంబంధించిన జబ్బులకు వైద్యం అందించే ఆధునిక శాస్త్రం. ఇది శరీరంలోని వివిధ కీళ్ళు, అవయవాలను ప్రభావితం చేసే రోగనిరోధక వ్యవస్థకు ప్రత్యేక వైద్యం అందిస్తారు. ఈ బహుళ వ్యవస్థ వ్యాధులు సాధారణంగా దీర్ఘకాలికంగా ఉంటాయి. ఈ స్పెషాలిటీలో ఇమ్యునాలజీ ఒక భాగం. రుమటాలజీ వివిధ ఎముక వ్యాధులు (బోలు ఎముకల వ్యాధి, ఆస్టియోమలాసియా, మొదలైనవి), వివిధ కండరాల వ్యాధులు (ఫైబ్రోమైయాల్జియా, మయోసిటిస్, మయోపతి), ఇతర మదుకణజాల రుమాటిజం- సంబంధిత నొప్పులకు వైద్యం అందిస్తామన్నారు. రుమటాలజీ 100కంటే ఎక్కువ విభిన్న సంక్లిష్ట వ్యాధులను కవర్ చేస్తుంది, ఇందులో అనేకరకాల ఆర్థ్రైటిస్తో పాటు రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, లూపస్, యాంకైలోజింగ్ స్పాండిలైటిస్, సోరియాటిక్ ఆర్థ్రైటిస్, గౌట్, స్జగ్రెన్స్ సింగ్రోమ్, స్క్లేరోడెర్మా, మయోసిటిస్, ఫైబ్రోమైయాల్జియా, కార్టిలేజ్ వ్యాధులు, సిపిపిడి ఆర్థ్రైట్స్, సూడో గౌట్, జువెనైల్ ఆర్థ్రైటిస్ (చిన్న పిల్లల్లో కీళ వాతాలు), ఆస్టియోపొరోసిస్, ఆస్టియో ఆర్థ్రైటిస్, ఆప్లసిండ్రోమ్, హీనోచ్ స్చన్ల్న్ పరపుర, వెజెనెర్స్ గ్రానులో మాటోసిస్, సార్కోఇడోసిస్, తాకాయస్సు ఆర్టేరిటిస్, జైంట్‌సెల్ ఆర్థ్రైటిస్, పోలీమియాల్జియా రుమాటికా, ఆటోఇమ్మునే ఎయె దిసీజ్స్ (యూవీఐటీస్, స్క్లేరిటిస్, రెటినాల్ వాస్క్యూలిటీస్), ఆటోఇమ్మునే హెపటైటిస్, బెహెస్ట్ డిసీస్, చర్మంలోని అల్స్ను. ఆటోఇమ్మునే స్కిన్ డిసీస్, రెలాపిసింగ్ పోలీఖోన్ద్రిటిక్ చెవి వ్యాధులు, చికున్గున్యా ఆర్థ్రైటిస్, టీబీ ఆర్థ్రైటిస్, స్పెటిక్ ఆర్థ్రైటిస్, రెయాక్టీవ్ ఆర్థ్రైటిస్, రకరకాల ఇమ్యూన్ వ్యాధులు వంటివి అనేకం ఉన్నాయన్నారు. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అనేది కీళ్ల దీర్ఘకాలిక వ్యాధి. ఈ వ్యాధి ఉత్పాదక వయస్సులో ఉన్న యువత, పురుషులలో కనిపిస్తుంది. వయసు పెరిగే కొద్దీ లింగ భేదాలు ఉండవు, వయసు పెరిగే కొద్ది వ్యాధి వచ్చే అవకాశం పెరుగుతుంది. ఇది సాధారణంగా ఉదయాన్నే వివిధ కీళ్ల నొప్పులు, దఢత్వంతో ఉంటుంది, సాధారణంగా చేతి కీళ్ల, పాదాలు నొప్పులు. ఒకసారి ఇవి మెడ నొప్పి, మోకాలు, భుజాలు నొప్పిగా కూడా కనిపిస్తాయి.

అద్భుతమైన మందులు అందుబాటులో ఉన్నపటికీ తాత్కాలిక విపరీతమైన నొప్పి మందులతో కాలం గడుపుతారు. ఈ లోగా వ్యాధి బలపడి మోకాలి మార్పిడి చికిత్స చేయవలసిన అవసరం ఏర్పడుతుందని తెలిపారు. అవి పూర్తిగా మంచం పట్టే పరిస్థితి ఉంటుందన్నారు. వ్యాధిని అర్థం చేసుకోవడం, తొలిదశ వైద్యం తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇది రోగుల చేతుల్లో ఉందని తొందరగా రుమాటోలోజిస్టును సంప్రదించాలని, ఆలస్యం చేయకుడదని తెలిపారు. ఇవి బాగా ముదిరినప్పుడు కీళ్లు ఎలాగైతే అరిగిపోతాయో అలాగే ఉపిరితిత్తులు మార్పిడి చికిత్స చేసుకొనే అవసరం కూడా ఉత్పన్నమవుతాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ వ్యాధిగ్రస్తులు (స్ట్రోక్స్, గుండెపోటుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు.

లూపస్ వ్యాధులు...

లూపస్ వ్యాధులను సిస్టమిక్ లూపస్ ఎరిథెమాటోసస్ (ఎస్ఎల్ఇ) అని కూడా పిలుస్తారు. ఇది రోగనిరోధక వ్యవస్థ అతిగా స్పందించి అనేక అవయవాలు మీద ప్రాభవం చూపె మొండి దీర్ఘకాలిక వ్యాధి. ఈవ్యాధి ప్రసవించే వయస్సులో ఉన్న యువతులను ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాధి శరీర, కీళ్ల నొప్పులు, వివిధ రకాల చర్మ దద్దుర్లు కలిగి ఉంటుంది. శరీరంలోని దాదాపు ప్రతి అవయవం మీద ప్రభావం కలిగించే స్థాయిలో ఉంటాయి. ముఖ్యంగా మూత్రపిండాలు. కారణం లేని జ్వరాలుగా తొలిదశలో కనిపించవచ్చు. ఒకసారి జ్వరంతో శరీరం మీద విపరీతైనా దాడి చేయగలవు. కొంత మందిలో రక్తం గడ్డ కట్టే ప్లేట్‌లేట్ కణాలు తగ్గుదల ఉంటుంది.

స్క్లేరోడోర్మా....

స్క్లేరోడెర్మా అనే ఆటోఇమ్మునే వ్యాధి వళ్ళ చర్మం బిగుసుకొని పోవడం గమనిస్తాం. చర్మం బిగుసుకుపోవడం వల్ల వేళ్లు ముడుచుకుంటాయి. వేలి కదలిక పరిధి తగ్గుతుంది. చర్మం కింద కొవ్వు కరిగిపోవడం, చర్మంలోని సూక్ష్మగ్రంధులు క్రమంగా అంతరించి పోవడం, చర్మం పొడిపారిపోవడం గమనించొచ్చు. చేయి, కాలు వేళ్ల లో రక్తప్రసవం తగ్గడం వల్ల చల్లగా, నీలం నుండి తెలుపు రంగులోకి మారుతాయి. తిరిగి వేడెక్కినప్పుడు ప్రకాశవంతమైన ఎరుపు రంగులోకి మారుతాయి. వ్యాధి తొలి లక్షణాలు చేతివాపు, వేళ్ల సాసేజ్ లాగావాయడం (ఉబ్బిన వేళ్లు). ఇలావాపు కనిపించినప్పుడు తొందరగా రుమాటాలజిస్టను సంప్రదించాలి.

'స్పాండిలో ఆర్థరైటిస్'

(ఎస్పిఎ) అనేది వెన్నెముక, సాక్రోలియాక్ జాయింట్‌లో వాతం కలిగే ఒక విధమైన ఆర్థరైటిస్. లూపస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్జోగ్రెన్స్ సింగ్రోమ్, మయోసిటిస్ వంటి వివిధ ఆటోఇమ్యూన్ వ్యాధులు కలసి ఒకే పేషెంట్‌లో సోకినప్పుడు ఎంసిటిడి అనే వ్యాధి కావచ్చు. వారి రక్తంలో పాజిటివ్ యూ1ఆర్ఎన్పీ యాంటీబాడీస్ ఉంటాయి. రక్తంలో చక్కెర ఎక్కువై డయాబెటిస్‌కు దారితీసినట్లే, గౌటీ ఆర్థ్రైటిస్ శరీరంలోని వివిధ భాగాలలో, ముఖ్యంగా కీళ్ళలో యూరిక్ ఆమ్లం దీర్ఘకాలికంగా పేరుకుపోవడం వల్ల వస్తుంది. రుమటాలజీ వైద్యం ఎన్నోరకాలు ఉన్నాయి, వ్యాధి నిరోధక వ్యవస్థలలో ఎన్నో మండల వ్యవస్థలను తాకే మందులు అందుబాటులో ఉన్నాయి.

ఒక మండల వ్యవస్థకు ఒకో రకం వైద్యం ఉన్నాయి. వీటిని డీమార్డ్స్ అని కూడా పిలుస్తారు. వ్యాధిని సవరించే యాంటీ రుమాటిక్ డ్రగ్స్ (డిఎంఎఆర్డి) జబ్బు దిశా మార్చగలవు. శతి తప్పిన వ్యాధి నిరోధక వ్యవస్థను గాడిలో పెట్టగలవు. వ్యాధి తొలిదశలో ఇవి అద్భుతమైన ఫలితాలు ఇస్తాయన్నారు. చికిత్సల్లో భాగంగా వ్యాధి తీవ్రత ఉన్న జాయింట్స్‌లో ఉపశమనం కోసం, ఒక రకమైన ఫీజియోథెరపీ వ్యాయామాలు ఇవ్వడం జరుగుతుంది. వ్యాయామాలతో పాటు ఆహార సలహా ముఖ్యమైంది.

దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారు ఇతర దీర్ఘకాలిక జబ్బులు రాకుండా చూసుకోవాలి.

ఆలోచన శైలిలో కూడా మార్పు ఉండాలి. తేలిక స్వభావం కలిగి ఉండాలి, వ్యాధి, వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి. మందులు, మంచి ఆహార అలవాట్లు, క్రమం తప్పక వ్యాయామం దీర్ఘకాలికంగా మంచి ఉపశమనం ఇస్తుందని సూచించారు. మాఆసుపత్రిలో నాణ్యమైన రుమటాలజీ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 7702322499 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

'విష్ణుశ్రీ'లో అధునాతన వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పేద రోగులకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె. వెంకటముని తెలిపారు. స్థానిక లీలా మహల్- కరకంబాడి రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన ప్రజా శక్తి'తో మాట్లాడుతూ విష్ణుశ్రీ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతి తక్కువ కాలంలో ప్రజా మన్న నలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్ర˘త్తతో గుండె పోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నా రు. గుండెపోటుని ముందస్తు జాగ్ర త్తలతో నివారించవచ్చని డాక్టర్ వెంక ట ముని పేర్కొన్నారు. గుండెజబ్బులకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు.



గుండెపోటు లక్షణాలు....

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లుగాని, మెలి పెట్టినట్లుగాని నొప్పి ఉండవ చ్చు, ఇలా కొన్ని నిమిషాల పాటే ఉ ం ట ు ం ది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపు పై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుం ది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంట నే దగ్గరలో ఉన్న హృద్రోగనిపుణు లను సంప్రదించి చికిత్స పొందా లి. తప్పకుండా మందులు వాడ డం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం త గ్గించుకోవడం, వ్యాయామం చేయ డం మొదలైనవి పాటించాలన్నారు.

డయాబెటిక్, బిపి...

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీని వల్ల డయాబెటిక్(షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికం గా వస్తున్నాయన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం మా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులుకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, ఉచిత మందు లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు వివరాలకు 95028 55357 నెంబరును సంప్రదించాలని కోరారు..

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకోవాలి. పండ్లు పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.

మా ప్రత్యేకతలు:

బయోథీసియో మీటర్ (కాళ్ళలో స్పర్శను కనుగొనడానికి), పెరిఫెరల్ వాస్కులర్ డాప్లర్ (కాళ్ళలో రక్త ప్రసరణను కనుగొనడానికి), నైకో కార్డ్ రీడర్, ఆటో అనలైజర్(అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్, 12 లీడ్ 6 ఛానల్డ్ ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్), ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును.

ప్రత్యేకతలు...:

జనరల్ మెడిసన్ వైద్యసేవలు, ఎమర్జెన్సీ మెడిసిన్, క్రిటికల్ కేర్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, ఫిడియాట్రిక్, ఇఎన్‌టి, ల్యాపరోస్కోపి సర్జరి, యూరాలజి, న్యూరాలజి, క్లినికల్ కార్డియాలజీ, జనరల్ సర్జరీ, న్యూరో సర్జరీ, ప్లాస్టర్ సర్జరీ, ఫల్మనాలజీ, ల్యాపరోస్కోపిక్ సర్జరి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఫిజియోథెరపీ, అనస్థీషియాలజి.

బాధితులకు కొండంత అండ 'ఆరోగ్యశ్రీ'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆరోగ్యమే.. మహాభాగ్యం.. అనే నానుడికి ప్రభుత్వం అధిక ప్రాముఖ్యతను ఇస్తూ పేదలు, మధ్య తరగతి వర్గాలకు పెద్ద జబ్బు వస్తే వారి ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లిపోయే పరిస్థితి నుండి వారికి పునర్జన్మను ప్రసాదిస్తుంది డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం. ఈ పథకం నేడు ఎన్నో వేల కుటుంబాలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తున్నది.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007 ఏప్రిల్ 1ను రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో ప్రారంభించారు. 2019 జూన్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీగా ఈ పథకం రాష్ట్రంలో అమలు అవుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్యసేవలను విస్తరణ చేస్తూ ఈపథకం కింద ప్రతి బీపీఎల్ కుటుంబానికి ఉచిత ఆసుపత్రి సేవా, ఈక్విటి యాక్సెస్ సౌకర్యం కల్పిస్తుంది. ఈ పథకం ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5లక్షల వరకు కవరేజీ అందిస్తున్నది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అమలులో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడంలో భాగంగా వైద్యఆరోగ్య శాఖను మరింత బలోపేతం చేస్తూ ఖాళీగా ఉన్న డాక్టర్లు, ఇతర పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది.

ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఆరోగ్య మిత్రాలు మరింత మెరుగ్గా వ్యవహరించి రోగి ఆసుపత్రిలో చేరిన దగ్గర నుండి డిశ్చార్జి అయ్యేవరకు అండగా నిలిచేలా పనిచేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రస్తుతం డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద 2,446 చికిత్సలను ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుచున్నది. రోగికి వైద్యం ఖర్చు రూ.1000లు దాటితే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఈపథకం కింద తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలోనూ వైద్యం చేయించుకునే అవకాశంను ప్రభుత్వం కల్పించింది. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరుగుచున్నది.

వైఎస్సార్ ఆరోగ్య ఆసరా..

ఈ పథకం కింద శస్త్రచికిత్సల అనంతరం వైద్యులు సూచించే విశ్రాంతి సమయానికి రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.5వేలు వరకు అందివ్వడంతోపాటు ఆరోగ్య ఆసరా పరిధిని రూ.1,519కి చికిత్సలకు ప్రభుత్వం పెంచింది.

డాక్టర్ వైఎస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్

అధునాతన సౌకర్యాలతో కూడిన తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖప్రసవాలు పొందిన అక్కచెల్లెమ్మలకు క్షేమంగా వారి ఇంటికి చేరుస్తూ సిజేరియన్ కాన్పుకు రూ.3వేలు సహజప్రసవానికి రూ.5వేలు చొప్పున డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య ఆసరా కింద ఇస్తూ వారి ఇంటికి క్షేమంగా చేరుస్తున్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2019-20 కింద 49,921 మందికి శస్త్రచికిత్సలు చేయగా.. అందుకు రూ.110 కోట్లు, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కింద 5,282 మందికి రూ.2.95 కోట్లు, 2020-21 కింద 69,810 మందికి శస్త్రచికిత్సలు చేయగా.. అందుకు రూ.136 కోట్లు, వై ఎస్.ఆర్ ఆరోగ్య ఆసరా కింద 14,439 మందికి రూ.7.42 కోట్లు, 2021-22 కింద 1,05,234 మందికి శస్త్రచికిత్సలు చేయగా.. అందుకు రూ.180 కోట్లు, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కింద 25,247 మందికి రూ.11.60 కోట్లు. జిల్లాల పునర్విభజన తర్వాత చిత్తూరు జిల్లాలో డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీలో 2022-23 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 11,812 మందికి శస్త్ర చికిత్సలు చేయగా.. అందుకు రూ.23 కోట్లు, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కింద 4,995 మందికి రూ.2.44 కోట్లు ఖర్చు చేయడమైనది.

'శశిగణేష్'లో సరికొత్త స్కానింగ్ యంత్రాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్ పరికరాలతో శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో నాణ్యమైన స్కానింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టరు శశికళ తెలిపారు. గర్భిణులు తప్పనిసరిగా స్కానింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు. గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయసు పైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంథివాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మూత్రపిండం (కిడ్నీ), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చు అన్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలన్నారు. మొదటినెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లిరక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్‌లో థైరాయిడ్ గ్రంథికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్లు, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2223626 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

ప్రజల ఆరోగ్యమే ప్రధానమని ఆదాయం ఆ తర్వాతేనని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ వీరేంద్ర సర్జికల్స్ అండ్ కెమికల్స్ అధినేత ఎన్.రాజశేఖర్, మోహన్ కుమార్ స్పష్టం చేశారు. తిరుపతి నగరం స్థానిక దొడ్డాపురం వీధి తన కార్యాలయంలో ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని చెప్పారు. విద్యార్థి కావచ్చు, రాజకీయవేత్త కావచ్చు, వ్యాపారి కావచ్చు, చిన్న ఉద్యోగి కావచ్చు, ఏ వృత్తిలో ఉన్నా సరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మించి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుంటే ఏ వృత్తిలోనూ రాణించలేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా అలస్యం చేయకుండా దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. 6 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. వైద్యుల సలహాలు, సూచనల మేరకు నాణ్యమైన మందులను రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని వివరించారు. తమ సంస్థ ద్వారా మందుల నుంచి ఆస్పత్రికి సంబంధించిన అన్ని పరికరాలను సరఫరా చేస్తామన్నారు. విజయవాడ నుంచి తిరుపతి వరకు అన్నిరకాల నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చామన్నారు. నిరుపేదలకు రాయితీలతో కూడిన మందులను అందిస్తున్నామని వెల్లడించారు. మెడికల్ షాపులు, మెడికల్ రెప్స్, తమ ఆదరిస్తున్న వినియోగదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. తమకు స్వాన్ డయాగ్నొస్టిక్ లిమిటెడ్, తులిప్ గ్రూప్, అస్యూరెక్స్ బయోమెడికల్, రోచి డయాగ్నొస్టిక్, ఎక్సెల్ డయాగ్నొస్టిక్, బయోసిస్టమ్స్ డయాగ్నొస్టిక్, కలర్‌మీటర్స్ బయోషీల్డ్స్, మైక్రోస్కోప్స్, సెంట్రిఫ్యూజెస్ (రెమి), రెపియో డయాగ్నొస్టిక్, అబాట్ హెల్త్‌కేర్, డెప్యూటీ ఇంప్లాంట్స్ ఎస్.హెచ్ హాస్పిటల్‌కు సంబంధించి అన్ని రకాల పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్ని సూచించారు. వివరాలకు ఫోన్‌నెంబర్ 0877 2225577ను సంప్రదించాలని కోరారు.

N. Mohan Kumar Bobby

N. Rajasekhar (Raju)
B.Com

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఎముకులు, కీళ్ళు
మరియు నరాల శస్త్ర
చికిత్సలు నిపుణులుకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ ఎన్. పూర్ణచంద్ర రావు
యం.యస్. ఆర్థో యం.ఆర్.సి.యస్. లండన్
(పూర్ణాస్ రెమిడీ హాస్పిటల్ కన్సల్టెంట్ ఆర్థోపిటిక్ సర్జన్
రవి న్యూరో మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్ ,
4వ అంతస్తునందు చూడబడును, తిరుపతి
సెల్ : 0877 - 22 522555, 8886686999

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే
ఆయుధంగా ప్రజారోగ్యాన్ని
సంరక్షిస్తున్న
సహచర వైద్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు

డా॥ నైనారు పృథ్వీ
తిరుపతి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

"డాక్టర్స్ డే" సందర్భంగా
ఐ.యం.ఎ సభ్యులకు
అన్నిరంగాల వైద్యులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

S.V. DIAGNOSTICS
Reddy & Reddy Colony
Tirupati.
Cell No. 0877 2256322
9848571111, 9704636725

డా॥ దగ్గుపాటి శ్రీహరి రావు,
రేడియాలజిస్టు,
ఐ.యం.ఎ జాతీయ నాయకులు

S.V.DENTAL CLINIC

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పవిత్రమైన వైద్యవృత్తిలో
పనిచేస్తూ
ప్రజలకు తమ సేవలందిస్తూ,
వృత్తే దైవంగా
భావించి పనిచేస్తున్న
వైద్యులందరికీ
"డాక్టర్స్ డే"
శుభాకాంక్షలు

Dr.M.Lakshminarayana
BDS, FAGE
Cosmetic Dental Surgeon

Murali Medicals Upstairs
Old Bus Stand, Kothapeta
3-797, Nehru Road,
Opp: Dhanalakshmi Medicals
Srikalahasti - 517 644, Chittoor Dist. Cell: 98851 78399, Ph: 08578-221502

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

Biggest Orthopedic in Rayalaseema Now Extended its service to

BOTH HOSPITAL
MULTI SUPER SPECIALTY HOSPITAL

శ్రీనివాసం కాంప్లెక్స్ ప్రక్కన, టి.ఎం.సి. ఎదురుగా, కొర్లగుంట,
తిరుపతి, 0877-2222700

19 Years above Excellence in Bone care
and Orthopedic Services

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం

ICU Critical Care Wing
నందు అత్యవసర కేసులు చూడబడును

డా॥ పసుపులేటి హరిప్రసాద్
M.B.B.S., D.Ortho,
D.N.B.Ortho, M.Ch.(Ortho)
చైర్మన్, బోత్ హాస్పిటల్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఈశ్వరి నర్సింగ్ హోం కొత్తపేట, శ్రీకాళహస్తి

జీవితాంతం వైద్య సేవలకే
అంకితమవ్వాలన్నమహోన్నత
లక్ష్యంతో కఠోర దీక్షతో,
డాక్టర్ వృత్తిలో చేరి వైద్య వృత్తితోనే
తరిస్తున్న డా॥ వి. రమణారెడ్డి గారికి
"డాక్టర్స్ డే" శుభాకాంక్షలు

డా॥ వి. రమణారెడ్డి,
ఎం.బి.బి.ఎస్.

ఇట్లు
కుటుంబ సభ్యులు & సిబ్బంది

యధావిధిగా వ్యాపారాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సీఎం పర్యటన సందర్భంగా నగరంలో సెలవు ప్రకటించారని, దుకాణాలు మూసివేయాలని వస్తున్న వదంతులను నమ్మవద్దని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. సీఎం పర్యటన రోజు నగరంలో వ్యాపార కార్యకలాపాలు యథావిధిగా నిర్వహించుకోవచ్చు అని స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, జనరల్ మర్చంట్ అసోసియేషన్, పొన్నియమ్మ గుడివీధి, చర్చివీధి దుకాణదారులు, ఏఎస్ఎం కాంప్లెక్స్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియాలో వస్తున్న వద్దంతులు నమ్మవద్దని చెప్పారు. వ్యాపారాలు నిర్వహణకు ఎలాంటి సెలవు ప్రకటించలేదన్నారు. యథావిధిగా దుకాణాలు తెరుచుకోవచ్చని, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఆర్వో వర్మ, ఆర్ఐలు, వ్యాపార సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పంట బీమా మంజూరు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 2022 ఖరీఫ్ నం దు టమోటా పంట నష్టపోయిన రైతులకు పంట బీమా ప్రభుత్వం నుండి మంజూరు అయిందని సంబంధిత వివరాలను 13 రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శనకు ఉంచడం జరిగిందని ఎవరైనా పంట బీమా రాని రైతు లు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి తమ వివరాలు అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 ఖరీఫ్ నందు టమోటా పంటను మండలంలోని 568 మంది రైతులు నష్టపోయారని వీరికి అన్ని వివరాలతో ప్రతిపాదనలు పంపించగా 1,44,081 రూపాయల నిధులు మంజూరయ్యాయని, జూలై మూడవ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాలలో వివరాలను ప్రదర్శించడం జరుగుతుందని అభ్యంతరాలు ఉన్న రైతులు లిఖితపూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. జూలై 8వ తేదీ రైతు దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైద్యాధికారులకు, తోటి వైద్యులకు, సిబ్బందికి
ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు. ఆరోగ్య సూత్రాలను పాటించండి.
జీవితాంతం ఆరోగ్యంగా ఉండండి.

డాక్టర్ డి. విజయచంద్ర, యం.బి.బి.యస్
మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-2
బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

డాక్టర్ జె. షాలిని, యం.బి.బి.యస్
మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -2
బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

డాక్టర్ ధర్మరాజు, యం.బి.బి.యస్
మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం -2
బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్య సిబ్బందికి, మిత్రులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ భాస్కరరావు
G.K.పల్లి. PHC. వెంకటగిరి (మం)
డా॥ రెడ్డిప్రసాద్
G.K.పల్లి. PHC. వెంకటగిరి (మం)

MANI ORTHOPEDIC PHYSIOTHERAPY
REHABILITATION HOSPITAL
Beside Jio Office, Near Banglow Chenu
V.KOTA - 517424, Chittoor Dist., Andhra Pradesh.



ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ 'డే'
శుభాకాంక్షలు

Dr.T.Mani Kumar
MD (A.M) M.P.T., (Ortho),
Cell: 94947 46376, 93812 28779

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నాయుడుపేట పట్టణ ప్రజలకు, మిత్రులకు,
తోటి వైద్యులకు, సిబ్బందికి,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

డా॥ చంద్రకళ MBBS, DGO, MD(Anae)
గవర్నమెంట్ హాస్పిటల్, సూపరింటెండెంట్
నాయుడుపేట

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్యాధికారులకు, తోటి వైద్యులకు, సిబ్బందికి
ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు.
ఆరోగ్య సూత్రాలను పాటించండి.
జీవితాంతం ఆరోగ్యంగా ఉండండి.
అరుణ హాస్పిటల్, పి.కె. లే అవుట్ - తిరుపతి

RNC
రేవంత్ న్యూరో కేర్
10-13-555, శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదురుగా, 4వ లైను, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో.....
అత్యాధునిక న్యూరాలజీ సేవలు ఇప్పుడు తిరుపతిలో
For Appointments : 9912806086, 0877 2226086

డా॥ ఎమ్. రేవంత్ రెడ్డి
MD - జనరల్ మెడిసిన్.,
DM - న్యూరాలజీ (జిప్‌మర్ - పాండిచ్చేరి)
మెదడు, వెన్నుపూస మరియు
నరముల వైద్యనిపుణులు

డా॥ ఎస్. సుధీర
M.B.B.S.,
జనరల్ ఫిజీషియన్

ప్రత్యేకతలు
- పక్షవాతము
- మూర్ఛవ్యాధి
- మైగ్రేయిన్ తలనొప్పి
- టెన్షన్ తలనొప్పి
- అన్ని ఇతర రకముల తలనొప్పులు
- నరములు మరియు కండరముల బలహీనత
- కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, మంటలు
- చక్కెర వ్యాధి, సంబంధ నరాల జబ్బు
- మెడ, నడుము నరములు లాగుట మరియు నొప్పి
- కళ్ళు తిరుగుట, స్పృహ కోల్పోవుట
- మూతి వంకర పోవుట
- మెదడు, వెన్నుపూస ఇన్ఫెక్షన్లు
- చేతులు, కాళ్ళు వణుకుట
- మతిమరుపు
- నిద్ర సమస్యలు
- మయస్తీనియా గ్రేవిస్
- మల్టిపుల్ స్క్లిరోసిస్
- మోటార్ న్యూరాన్ వ్యాధి

న్యూరో - ల్యాబ్ వైద్య పరీక్షలు
- EEG
- ENMG-NCS
- EMG
- VEP
- SEP
- BERA
- RNS

NABH ACCREDITED
H-2022-0959
naruvi HOSPITALS
a licensee of Henry Ford HEALTH SYSTEM

A LEADING LIGHT IN HEALTHCARE WITH WORLD CLASS FACILITIES
At Naruvi, we pride ourselves in the 'patient first' principle where everyone gets optimal, appropriate and humane care with cutting edge state of the art technology provided by a team of top class medical professionals.
The leading light in super-specialty care
a 500-bed super specialty hospital

THE NARUVI EDGE
25+ — 25 + Specialties
State of the art Sleep Laboratory
24x7 Neonatal Intensive Care
Discovery IGS 7 OR Hybrid OT & Cath lab
MRI

YOUR HEALTH IS OUR PRIORITY AND WE HAVE MULTI-SPECIALTY CARE JUST FOR YOU
- Anaesthesiology
- Biochemistry
- Cardiology, Cardiothoracic and Vascular Surgery
- Clinical Nutrition and Dietetics
- Critical care Medicine and Emergency
- Dental Sciences
- Dermatology, Cosmetology, Plastic, Hand and Reconstructive Surgery
- Endocrinology
- Geriatric and Internal Medicine
- General Medicine
- Interventional Pulmonology and Respiratory Medicine
- Medical Gastroenterology and Liver Diseases
- Microbiology, Immunology and Virology
- Neurology and Neurosurgery
- Specialised Nursing
- Obstetrics and Gynaecology
- Ophthalmology, ENT & Minor Specialties
- Orthopaedics
- Pain Medicine
- Paediatrics & Neonatal Intensive Care
- Pathology
- Pharmacy
- Physical Medicine and Rehabilitation
- Psychiatry
- Radiology
- Rheumatology
- Spine Surgery
- Transfusion Medicine
- Urology & Nephrology

OUR INNOVATIVE TECHNOLOGY & FACILITIES
- Intracorporeal LASER
- 4D Cardiac Ultrasound system
- Interventional Bronchoscopy and Thoracoscopy Suite
- Advanced Pulmonary Function Suite
- State of the art Sleep Laboratory & Cardiac Catheterization Suite
- GE Centricity Integrated Critical Care Software
- CARESCAPE 860 GE Ventilators with multiple modes
- Urodynamics & Lithotripsy
- StealthStation™ Neuronavigation & Intraoperative Neuromonitoring
- 3 Tesla MRI with in-bore experience
- 128 slice cardiac CT
- Fluoroscopy
- DEXA Scan (BMD)
- Robotic/computer-assisted joint replacement
- NABL Accredited Laboratory
- Endoscopy/ERCP/Colonoscopy
- Hybrid Operation Suite
- ROSA Robot (for epilepsy surgery)

SERVICES 24X7
Paediatric Intensive Care Unit | Neonatal Intensive Care Unit
Critical Care Medicine and Emergency
Blood Bank | Coronary Care Unit | Operation Theatre | Pharmacy | Dialysis
Radiology | Ambulance | Labs



Emergency Contact: +91 416 666-1000
Appointments : +91 416 666-1111
Collector Office Road, Bangalore - Chennai Highway (NH 48), Vellore - 632 004, Tamil Nadu, India. Ph: +91 416 220 1111 | Email: naruvi@naruvihospitals.com
www.naruvihospitals.com

'దుర్గాప్రసాద్' డెంటల్‌లో దంత సమస్యలకు అధునాతన వైద్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

దుర్గా ప్రసాద్ డెంటల్ హాస్పిటల్‌లో దంత సమస్యలకు అధునాతన వైద్యం అందిస్తున్నట్లు ప్రముఖ దంతవైద్యులు డాక్టరు కెహెచ్.దుర్గాప్రసాద్ బాబు తెలిపారు. స్తానిక తిరుమల బైపాస్‌రోడ్డులోని లీలామహల్ సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రి ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ నోరు మంచిదైతే ... ఊరు మంచిదవుతుందన్న సామెత చందాన నోరు ఆరోగ్యం ఉంటేనే మానవ శరీరం ఆరోగ్యంగా ఉంటుందనేది అక్షర సత్యం. నోటి వల్ల వచ్చే రోగాలు ఎన్నో వాటన్నిటికి పరిష్కారం చూపుతుంది దుర్గాప్రసాద్ డెంటల్ హాస్పిటల్ అని తెలిపారు. సిరామిక్ పళ్లు కట్టడంలో ఆసుపత్రికి మంచి పేరు ఉంది. అంతే కాకుండా నోటి ఇన్‌ఫెక్షన్లు, నోటి పుండ్లు, చిగుళ్ల వ్యాధులు, పంటి సమస్యలు, విరిగిన దవడ ఎముకలు, సిస్ట్స్, ఎత్తు పళ్లు, దవడ వాపులు, లాలా జల గ్రంథుల వంటి అనేక సమస్యలకు మెరుగ్గైన శస్త్ర చికిత్సలు అందిస్తూ, అందరి మన్నలను పొందుతున్నామన్నారు. దుర్గా ప్రసాద్ డెంటల్ ఆసుపత్రిలో మెరుగ్గైన, అత్యాధునికమైన వైద్యం, ఇంప్లాంట్స్ లేజర్ టెక్నాలజీ, రేడియో విజియోగ్రఫీ, ప్రొటాప్పరింగ్, నానో హైబ్రిడ్ కాంపోసైటిస్, అల్ట్రా సోనిక్ స్కాలార్ ద్వారా దంత సమస్యలకు అదునాతన చికిత్సలు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0877 2280060 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

కీళ్లు, ఎముకల వ్యాధులకు

'బోత్'లో నాణ్యమైన వైద్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటి: కీళ్లు, ఎముకల వ్యాధులకు 'బోత్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్'లో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీనివాసం కాంప్లెక్స్ వెనుక, కొర్లగుంటరోడ్డులోని టిఎంసి ఎదురుగా ఉన్న ఆ ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆర్థో సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు తనను కలిసిన వృద్ధులలో కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయన్నారు. వంద సంవత్సరాలు పని చేయడానికి డిజైన్ చేసిన మన కీళ్లు ప్రస్తుతం 50 సంవత్సరాలకే అరిగిపోతున్నాయన్నారు. వయసుతో పాటు మార్పులు రావడం సహజమైనప్పటికీ కీళ్లు ఊహించినదాని కంటే ఎక్కువగానే పాడవుతున్నాయన్నారు. ఒకప్పుడు బాగా వృద్ధాప్యం వచ్చాక కీళ్ల అరుగుదల వల్ల నడవలేక, కాళ్ల నొప్పులతో బాధపడేవారని దీనికి పెద్దగా చికిత్సలు కూడా చేయించుకునే వారు కాదని పేర్కొన్నారు. ఆస్టియో అర్థరైటిస్ వృద్ధులకే పరిమితం కాదని కీళ్ల ఆరోగ్యం క్షీణతపైనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దేశంలో ప్రతి ముగ్గురులోనూ ఒకరు అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. ఆస్టియా అర్థరైటిస్ రావడానికి ప్రధానంగా మారిపోయిన జీవనశైలే కారణమన్నారు. ఉదయాన్నే లేచిన దగ్గర నుంచి ఉరుకులు, పరుగులతో జీవనం సాగించడం, అధిక బరువు సమస్య ఒబిసిటి (స్థూలకాయం) వంటి సమస్యలు చుట్టుముట్టడం జరుగుతాయన్నారు. దీనికి తోడు కీళ్లు మోయలేనంతగా బరువు పెరగడం మరో కారణమని పేర్కొన్నారు. గతంలో కీళ్లకు గాయాలై ఉంటే తర్వాత దశలో ఈ వ్యాధి వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. ఆటలు శారీర ఆరోగ్యానికి అవసరమైనా ఒక స్థాయికి మించి ఆడడం వల్ల కీళ్లు అరిగిపోతాయన్నారు. ఆటగాళ్లకు నొప్పి ఎక్కువయ్యాక ఆటలను ఆపేస్తారని తర్వాత బరువు పెరిగిపోతున్నారు. సేవాదృక్పథంలో తమ ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. వివరాలకు 0877 2241777, 2222700 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు:

ఫ్రాక్చర్ క్లినిక్ (ఆర్థోపెటిక్ ట్రామెలాజి). విరిగిన ఎముకలకు సి-ఆర్మం సహాయంతో కీ హోల్ ఆర్థోపెడిక్ సర్జరీలు. అతకని ఎముకలకు శస్త్రచికిత్సలు. వెన్నుముక శస్త్ర చికిత్సలు. మోకాలు, తుంటి ఎముక రీప్లేస్‌మెంట్ సర్జరీలు. కీళ్ల నొప్పులు, నరాల చికిత్స. చిన్న పిల్లల వంకరకాళ్లకు చికిత్స. ఫిజియోథెరపీ, డిజిటల్ ఎక్స్‌రే. 3 అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు. డయాలసిస్ యూనిట్. 24 గంటలు ఐసియు, సిసియు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు. 24 గంటలు యాక్సిడెంట్ అత్యవసర కేసులకు చికిత్స చేయబడును. ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయంబర్స్‌మెంట్. ఆరోగ్య భద్రత సౌకర్యం కలదు. డాక్టరు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యసౌకర్యాలు.

'గంటా'లో మూర్ఛవ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స



ప్రజాశక్తి-తిరుపతి సిటి: గంటా న్యూరో హాస్పిటల్‌లో మూర్ఛవ్యాధి గ్రస్తులకు మెరుగైన చికిత్సనందిస్తున్నామని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టరు గంటా రాజశేఖర్ తెలిపారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని గంటా న్యూరో హాస్పిటల్‌లో ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మూర్ఛవ్యాధిపై మూఢ నమ్మకాలను నమ్మి అపోహ పడవద్దన్నారు. వ్యాధి గ్రస్తులు వైద్యులను సంప్రదించి వారి సలహాతో సరైన మందులు వాడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. తమ ఆసుపత్రిలో నరాల జబ్బులకు అత్యాధునికమైన పరికరాలతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా వైద్య సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తలనొప్పి, పక్షవాతం, మతిమరుపు, నరాల తిమ్మిర్లు, మానసికవైకల్యం, నడుము, మెడ, కండరాల నొప్పులు, మూర్ఛ, వణుకువ్యాధి, నరాల బలహీనత, కళ్లు తిరగడం, వింతప్రవర్తనలు తదితర వాటికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామన్నారు. 2018 నుంచి తిరుపతిలో గంటా న్యూరో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యం అందిస్తున్నారు. నగరంలో 24 గంటలు క్రిటికల్ కేర్ అండ్ బ్రెయిన్ స్ట్రోక్ సెంటర్‌ను మా ఆసుపత్రినందు అందుబాటులో ఉంచామన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఫీజులతో అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో సైతం క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు. తిరుపతిలో కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ప్రప్రథమంగా వీడియో ఈసీజీతో పెద్దలకు, పిల్లలకు, మూర్ఛవ్యాధి నిర్ధారణ, చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నరాల బలహీనత, తిమ్మిర్లు, మంటలకు సంబంధించిన వైద్య పరీక్షలు. నరాలు, కండరాల పరీక్ష, కంటి నరం పరీక్ష, వినికిడి పరీక్ష, చిన్నపిల్లల ఎదుగుదల లోపం, బుద్ధిమాంద్యం పిల్లలకు చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ 6304862259 నెంబరును సంప్రదించాలని కోరారు.

మాప్రత్యేకతలు:

స్ట్రోక్ ఐసియు కలదు. ఇఇజి (ఎలక్ట్రోఎన్ ఫలోగ్రామ్) మూర్ఛ, మెదడు, నరాల జబ్బులకు, తలనొప్పి సంబంధిత మెదడు పరీక్షలు. ఎన్‌సిఎస్(నర్వ్ కండక్షన్ స్టడీస్) నరాల బలహీనత, నరాల తిమ్మిర్లు మొదలగు జబ్బులు కనుగొను నరాల పరీక్షలు. ఎస్ఎస్ఇపి (సొమోటో, సెన్సరి ఎవోక్డ్ పొటెన్షియల్) వెన్నుపూస పరీక్షలు. బిఇఎఆర్ (బ్రెయిన్ స్టీమ్ అడిలోరి ఎవోక్డు రెస్పాన్స్) తల తిరుగుడు, చిన్నపిల్లలకు నరాల పరీక్షలు. విఇపి(విజువల్ ఎవోక్డ్ పొటెన్షియల్) కంటి చూపు నరాల పరీక్షలు. మొబైల్ ఎక్స్‌రే యూనిట్. ఫిజియోథెరఫి. 24గంటలు అత్యవసర కేసులు చూడబడును.



ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం

డాక్టరు మాధవి



ప్రజాశక్తి-తిరుపతి సిటి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా వ్యాయామం అవసరమని ప్రముఖ ఫిజియో థెరపీ డాక్టరు కె.మాధవి అన్నారు. 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత హైటెక్ యుగంలో వ్యాయామంపై ప్రజలు శ్రద్ధ చూపడం లేదన్నారు. దీని కారణంగా చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు జబ్బుల బారిన పడుతున్నారన్నారు. సకాలంలో వ్యాయామం చేయకపోవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడంతో అనేక రోగాలు చుట్టుముడుతున్నాయని తెలిపారు. శరీర కదలికకు తగినట్లు రోజువారీ చేసే పనుల్లోనే వ్యాయామం చేసేలా చూసుకోవాలన్నారు. తోటపని, ఇంటిపని, దుస్తులు ఉతకడం, చిన్న పిల్లలైతే ఆటలు ఆడటం వంటివాటిపై ప్రత్యేకించి ప్రణాళిక తయారు చేసుకొని ఆచరించాలన్నారు. వ్యాయామంలో ఏరోబిక్ వ్యాయామాలు, ఫ్లెక్సిబిలిటి, దృఢత్వపు వ్యాయామాలు ముఖ్యమైనవన్నారు. ఈ రెండింటిలోనూ క్యాలరీలు ఖర్చు అవుతుండటంతో వ్యాయామాలు, పనులు, ఫిట్‌నెస్‌ను పెంపొందించడంతో పాటు త్వరతగతిన అలిసిపోవడాన్ని నివారిస్తుందని పేర్కొన్నారు. వీటిపై ప్రజలు సమయం కేటాయించకపోవడం, చులకనగా బావించడం, అవగాహన లేకపోవడంతో వ్యాయామాల ప్రాధాన్యత తెలియకపోతుందన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో శారీరకశ్రమకు ప్రాధాన్యత కల్పించకపోవడంతో ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వ్యాయామంతో శారీరక ఫిట్‌నెస్ సాధించాలని ఆరోగ్యసూత్రాలను తెలిపారు. శారీరక వ్యాయామం, ఆరోగ్య సమస్యలపై పరిష్కారం కావాలంటే స్విమ్స్ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ విభాగంలో ఓపీ తీసుకుని తమను కలుసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0877 2287020 ను సంప్రదించాలని కోరారు.

వ్యాయామం ఎందుకంటే..?

నిత్యజీవితంలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య మనం జీవిస్తుంటాం. ఎదురైన సమస్యలను ఎదుర్కొంటూ పరి ష్కారం కానివాటిని అలాగే వదిలేస్తుంటాం. అలాగే మన ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటాం. పాతకాలపు మనుషులు (ఆదిమానవులు) కూటి కోసం వేటాడేవారు. అందులో వ్యాయామం దాగి ఉం దన్న సత్యం వారికి తెలియక పోయినా అప్పటి పనులు ఆరో గ్యాన్ని కాపాడేవి. అయితే ఇప్పటి పరిస్థితి కదలకుండానే జీవితం పని ముగిసిపోతుంది. దాంతో పాటు మన ఆరోగ్యమూ క్షిణించిపోతోంది. కేవలం వ్యాయామం చేకపోవడం వల్ల 13.5 మిలియన్ల ప్రజలు హృద్రోగులవుతున్నారంటే అతిశయోక్తి కాదు. హృదయ రక్త నాళ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. దాదాపు 1.5 మిలియన్ల ప్రజలు గుండెనొప్పితో, రెండు లక్షల 50వేల మంది తుంటికీలు సంబంధిత వ్యాధులతో చిధ్రమైపోతున్నారు. 60 మిలియన్ల ప్రజలు అధిక బరువు, రక్తపోటుతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇన్ని సమస్యలకు కారణం ఒక వ్యాయామమనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని డాక్టరు మాధవి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ గంటపాటు వ్యాయామం చేయాలని సూచించారు.

మదర్ థెరిసా స్ఫూర్తితో వైద్యసేవ

నిస్వార్థసేవకు నిదర్శనమైన విశ్వమాత మదర్‌థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని, తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు వైద్యసేవను లక్ష్యంగా చేసుకున్నట్లు స్విమ్స్ ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్, ఫెలోషిప్ గ్రహీత డాక్టరు మాధవి తెలిపారు. రాష్ట్రంలో ఫిజియోథెరపీకి మంచి గుర్తింపు ఉందని, దాన్ని విస్తరింపజేయడంలో తనకు అవకాశం లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఫిజియోథెరపీలో ఫెలోషిప్ అవార్డు తీసుకున్న తొలి మహిళ తానేనని పేర్కొన్నారు. గతేడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో ఫిజియోథెరపిలో ఫెలోషిప్ అవార్డును తీసుకున్నట్లు తెలిపారు. తన వైద్య సేవలను గుర్తించి రాజమండ్రిలో సస్వతంత్ర్య వైద్య కళాశాల జిఎస్ఎల్ ట్రస్టు అచీవ్‌మెంట్ అవార్డు అందజేసిందని పేర్కొన్నారు.

రుయాలో క్రిటికల్ కేర్ వైద్యం

సూపరింటెండెంట్ డాక్టరు రవిప్రభు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఆసుపత్రుల అభివృద్ధికి వందలాది కోట్లు కేటాయిస్తోంద. ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకుని రుయా ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్ది నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామని రుయా సూపరింటెండెంట్ డాక్టరు రవిప్రభు తెలిపారు. డాక్టర్స్‌డేని పురస్కరించుకుని తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ రుయా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. నాడు- నేడులో బాగంగా అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో బాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 90 కోట్ల రూపాయలను విడుదల చేసిందని, ఆసుపత్రిల్లో వివిధ పనుల నిమిత్తం 20 కోట్ల రూపాయల వరకు ఇప్పటికే వెచ్చించామని చెప్పారు. కార్పొరేట్ తరహాలు రుయా క్రిటికల్ కేర్ విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రూ.23.75కోట్లతో 16వేల చదరపు అడుగల విస్తర్ణంలో ఐదు అంతస్తుల భవాన్ని నిర్మించనున్నాం అని తెలిపారు. ఇందులో క్రిటికల్ కేర్‌తో పాటు ఆపరేషన్ థియేటర్లు (ఓటి), ఐసియూ, సెంట్రల్ ల్యాబ్, సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, డిజిటల్ ఎక్సరే, డయాగ్నోస్టిక్ బ్లాక్, లెక్చరర్ హాల్, ఎగ్జామినేషన్ హాల్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ తదితర వాటిన్నటిని ఒకేచోట ఉండేలా ప్రతిపాదనలు అమలు చేస్తున్నామన్నారు. ఏడాది కల్లా భవనాన్ని నిర్మించి పేదలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు చర్యలు మొదలయ్యాయని తెలిపారు.

ప్రాధాన్యతా క్రమంలో పనులు...

నాడు-నేడు పథకం ద్వారా రుయా, ఎస్‌వి మెడికల్ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇందులో 90 కోట్ల రూపాయల పనులు ప్రారంభమయ్యాయి. ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తాం. ఈ నిధులతో పాటు ఆసుపత్రి, మెడికల్ కళాశాల మెయింటెన్స్‌కు ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది 65 లక్షల రూపాయలు కేటాయించిందన్నారు. ఎప్పటికప్పుడు భవనాల ఆధునీకరణ, మరమ్మతుల కోసం రుయాకు 3.5 కోట్ల రూపాయలు, ఎస్‌వి మెడికల్ కళాశాలకు 2.5 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

పెరిగిన మెడికల్ కళాశాల స్థాయి

రాష్ట్ర ప్రభుత్వం కృషితో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తిరుపతిలోని ఎస్‌వి మెడికల్ కళాశాలకు 93 సీట్లను ఇటీవల మంజూరు చేసింది. ఈ స్థాయిలో పీజి సీట్లు పెరగడం ఇదే తొలిసారి. పెరిగిన పిజి సీట్ల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లు రెట్టింపు స్తాయిలో మంజూరవుతాయన్నారు. వసతి, వైద్య విద్య సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 90 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. దీనికి అదనంగా మరింత నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు.

లోపాలను అధికమిస్తాం

రుయా సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టగా ఇక్కడి లోపాలను గుర్తించాను. వాటిని అధిగమించడంపై దృష్టి సారించాను. ట్రయేజ్, అత్యవసర విభాగాన్ని వెంటనే గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది. విబాగాధిపతులు, వైద్యాధికారులతో సమీక్షలు నిర్వహించి అందరి సమన్వయంతో అత్యవసర విభాగాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఎఫ్ఎన్‌వోలు, ఎంఎన్‌వోల కొరతను అదిగమిస్తాం. సిఎంఓలు, పిజిలను24 గంటలూ ఖచ్చితంగా అందుబాటులో ఉంచుతాం. టిటిడి చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతో పల్మనాలజీ వార్డు తొలగించాల్సి వస్తోంది. ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని టిటిడినే కొత్త భవనాన్ని కట్టించి రుయాకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. రుయాకు 750 పడకల ఆసుపత్రిగా గుర్తింపు ఉంది. కానీ సుమారు 1200 పడకలకుపైగా రోగులకు వైద్య సేవలందిస్తున్నాం. దీని వల్ల కొంత సిబ్బంది సమస్యల ఉంది. దాన్ని కూడా అధిగమించి, వైద్యం కోసం రుయా ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒకరికి నాణ్యమైన వైద్యం అందించి, స్వస్తత చేకూర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రుయా సూపరింటెండెంట్ తెలిపారు.

వైద్యుల సేవలు వెలకట్టలేం

◆ కరోనాలో వారి త్యాగం మరవలేనిది ◆ డిఎంహెచ్ఒ డాక్టరు యు.శ్రీహరి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మానవ మనుగడలో వైద్యుల సేవలు వెలకట్టలేనివని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారు చేసిన త్యాగాలు మరువలేనివని జిల్లా వైద్యశాఖాధికారి (డిఎం అండ్ హెచ్‌వో) డాక్టరు యు.శ్రీహరి తెలిపారు. జులై 1న డాక్టర్స్ డేని పురస్కరించుకుని 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో అన్ని రంగాలు మూత పడ్డాయి. రోగి వద్దకు కుటుంబ సభ్యులే రావడానికి భయపడిపోయారు. అలాంటి సందర్భంలో డాక్టర్లు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి రోగులకు సేవలందించారు. ఎంతో మందిని ఆ మహమ్మారికి బలికాకుండా కాపాడారని గుర్తు చేశారు. వైద్యోనారాయణ హరి అనే నానుడి సార్ధకం చేశారని కొనియాడారు.

మత్తును కనుక్కోవడంతో వైద్యం దిశ మారింది

పూర్వకాలంలో సర్జరీలు చేయాలంటే చాలా కష్టంగా ఉండేది. మత్తు కనుగొనేంత వరకు ఆపరేషన్లు చేసే పద్ధతి ఉండేది కాదు. ఒక వేళ చేయాల్సి ఉంటే అది చాలా బాధతో కూడుకునేదిగా ఉండేది. ఐదేళ్లు కష్టపడి ఒక డాక్టర్ మత్తును కనిపెట్టారు, అది జూన్ 30న అని తెలిపారు. దీన్ని జులై ఒకటో తేదీ నుంచి ప్రపంచానికి తెలియజేశారు. ఈ రోజునే డాక్టర్స్ డేగా ప్రాచుర్యం కల్పించారు.

కరోనాలో డాక్టర్లు ప్రాణాలు పోగొట్టుకున్నారు

మొదటి విడత కరోనా ప్రపంచాన్ని గడగడలాడించింది. రోగి వద్దకు కుటుంబ సభ్యులే వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సందర్భంలో డాక్టర్లు మాత్రమే ముందుకు వచ్చారు. ప్రాణభయంతో ఉన్న రోగిని అక్కున చేర్చుకుని వారికి సేవలందించారు. రోగి పరిస్థితి విషమంగా మారిపోయి, ఊపిరితిత్తులన్నీ పాడైపోయి, ఆక్సిజన్ తీసుకోలేని సందర్భంలో వెంటిలేటర్‌ను నోట్లో పెట్టి ప్రాణవాయువు అందించాల్సిన పరిస్థితులు వచ్చాయి. అలాంటి సమయంలోనూ తమకు కూడా ఈ వ్యాధి సోకుతుందని తెలిసి కూడా వైద్యులు తమ సేవలను అందించారు. ఇలా వైద్యం అందివ్వడం వల్ల మన దేశంలో 270 మంది, రాష్ట్రంలో 17 మంది వైద్యులు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. వీళ్లందరిని స్మరించుకుంటూ ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్‌డే శుభాకాంక్షలు. డాక్టర్ల కృషి ఫలితంగానే వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం వంటి వాటి వల్ల కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చిందని గుర్తు చేశారు.

ఎంతో కష్టపడితేనే డాక్టరు

డాక్టర్ కావాలంటే చాలా కష్టం. ఐదు సంవత్సరాలు ఎంబిబిఎస్ కోర్సును చదివి ఉత్తీర్ణులవ్వాలి. మూడేళ్లు పిజి చేయాలి. రెండేళ్లు సూపర్ స్పెషలిస్టుగా పని చేయాలి. పదేళ్లు కష్టపడి చదువుకున్నా క్వాలిపై డాక్టర్ల వద్ద అందరూ వైద్యం చేయించుకోవాలి. అప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. సరైన అవగాహన లేని వారి వద్దకు వెళ్లి ప్రాణాలను పోగొట్టుకోకండి.

ప్రభుత్వ పరంగా వైద్యంలో వస్తున్న మార్పులు

ఇది వరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూ నిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, టీచింగ్, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు నడుస్తున్నాయి. ఇప్పుడు మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లుని పెట్టారు. హెల్త్ అవేర్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఇవి మన జిల్లాలో 534 ఉన్నాయి. అందులోనే స్పెషలిస్టు డాక్టరు ఉన్నారు. ఫోన్ చేస్తే వైద్యం అందించే పరిస్థితి వచ్చింది. దీన్ని గ్రామ స్థాయిలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నేడు ఇలా అనేక ఆసుపత్రులను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, రోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

ప్రజాశక్తి-నగరి: తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధీనంలో ఉన్న నగరి శ్రీకరియమాణిక స్వామి ఆలయ అభివద్ధికి దాతలు ముందుకురావాలని స్థానిక ఆలయాల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన ఆయన ఆలయంలో జరుగు నిత్య కైంకర్యము, ప్రసాద దిట్టములు, ఇతర అభివద్ధి పనులు తనిఖీ చేశారు. స్థానిక భక్తులు ఆయనను కలిసి చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఊంజల సేవను త్వరగా ప్రారంభించాలని, అన్ని హంగులు పూర్తిగా ఉన్న నగరి ఆలయములో బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని కోరారు. దీనిపై ఏఈవో మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆగస్టు మొదటి వారంలో. ఊంజల సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, దాతల సహకారంతో బ్రహ్మోత్సవమునకు నిర్వహించుటకు తగు ఏర్పాట్లుపై ఉన్నతాధికారులతో చర్చిస్తానన్నారు. ప్రస్తుతం ప్రతి శనివారం మధ్యాహ్నం స్థానిక దాతల సహకారంతో జరుగు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల సూపరింటెండెంట్ రమేష్, స్థానిక ఆలయ అధికారి వెంకటరమణ, ప్రధానార్చకులు ధన్వంతరి ఆచార్యులు. వేద పారాయణ పండితులు రాంప్రసాద్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్యాధికారులకు, తోటి వైద్యులకు, సిబ్బందికి
ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు.
ఆరోగ్య సూత్రాలను పాటించండి.
జీవితాంతం ఆరోగ్యంగా ఉండండి.
డాక్టర్ కె. కోటేశ్వర, యం.యస్ (ఆర్థో)
పలమనేరు, చిత్తూరు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
భార్గవ ప్రథమ చికిత్సా కేంద్రం
ఎన్. అమరనాథ్
లత క్లీనిక్
ప్రథమ చికిత్సా కేంద్రం
పి. రాధ
అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు
కుటుంబ సభ్యులకు మరియు
పుంగనూరు మండల ప్రజలకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ఎన్. అమర్‌నాథ్, ఆర్‌యంపి
పుంగనూరు మండలం
డా॥పి. రాధ, ఆర్‌యంపి
పుంగనూరు మండలం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
యూరిన్ టెస్ట్ Urine Tests
మైక్రో బయాలజి Micro biology
బియో కెమిస్ట్రి Bio Chemistry
హార్మోన్స్ Hormones
విటమిన్స్ Vitamins
థైరాయిడ్ Thyroid Alsl
పాథాలజి టెస్ట్ Pathology tests
అవాంతరాలను లెక్కచేయక ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు కుటుంబ సభ్యులకు మరియు
పుంగనూరు మండల ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పాలచూరి రామతులసి
టెక్నీషియన్ లక్ష్మి సాయి క్లినిక్
లేబోరేటరీ, యం.బి.రోడ్డు,
పుంగనూరు మండలం
వై. రాఘవరెడ్డి, విజయ నర్సింగ్ హోమ్ పుంగనూరు మండలం
యం. గోపికృష్ణ లైఫ్‌కేర్ డగ్నొస్టిక్స్ పుంగనూరు మండలం
యు. సుధీర్ రాయల్, యస్.బి. డయాగ్నొస్టిక్స్, పుంగనూరు మండలం
యం. ప్రవీణ్, మురళి హాస్పిటల్, పుంగనూరు మండలం

జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైద్యాధికారులకు, తోటి వైద్యులకు, సిబ్బందికి
ఇవే మా డాక్టర్స్ డే శుభాకాంక్షలు. ఆరోగ్య సూత్రాలను
పాటించండి. జీవితాంతం ఆరోగ్యంగా ఉండండి.
డా॥ శ్రీనివాసులు, యం.బి.బి.యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ మల్లికార్జున, యం.బి.బి.యస్
పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ నారాయణస్వామి, యం.బి.బి.యస్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.
డా॥ సర్తాజ్, యం.బి.బి.యస్
పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.

వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు

ప్రజాశక్తి-నగరి: నగరి రూరల్ మండలం దామరపాకం పంచాయితీ టివి కండ్రిగ కు చెందిన యువత వైసీపీను వీడి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు..వీరికి పార్టీ కండువా వేసి సాదరంగా తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నగరి రూరల్ మండలం నాయకుడు బాలసురేష్, టి ఎన్ టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బాలాజి, మరి రూరల్ మండలం అధ్యక్షుడు జె.శివకుమార్ రెడ్డి, నగరి రూరల్ మండలం జనరల్ సెక్రటరీ కె.పురుషోత్తం, నారాయణ స్వామి నాయుడు. వరదరాజులు .పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఇరికి పెంట పంచాయతీ ఎర్ర నాగుల వారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ శ్రీరాములు శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయుల , పిల్లల హాజరు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలను అందజేశారు. ఒకటవ తరగతిలో చేరనున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తడ మండల ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, వైద్య సిబ్బందికి, మిత్రులకు,
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
తడ (మం) తిరుపతి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో..
మనోరమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
11-138, సుందరయ్య వీధి, శబరి కాంప్లెక్స్ ఎదురుగా, చిత్తూరు - 517 001
డా॥ కె. నోబుల్ రావ్, MBBS., MD.,
జనరల్ మెడిసిన్ (రుయా), ఎక్స్ రెసిడెంట్, ఎయిమ్స్, న్యూఢిల్లీ
నేషనల్ డ్రగ్ డిపెండెంట్స్ & ట్రీట్‌మెంట్ సెంటర్, ఉత్తరప్రదేశ్ లో అనుభవజ్ఞులు
ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్యం అందించేందుకు
ఇప్పుడు మన చిత్తూరులో నూతన హాస్పిటల్‌ను ప్రారంభించారు.
చిత్తూరులో మొట్టమొదటి 24 గం॥లు అందుబాటులో గల ఆసుపత్రి
24/7 Emergency Services
20 బెడ్లు మరియు ఐసియు సౌకర్యం కలదు
ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు : 08572 - 350039, 96529 41867

విష్ణుశ్రీ
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
స్పెషాలిటీస్
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
* జనరల్ మెడిసిన్
* ఎమర్జెన్సీ మెడిసిన్
* క్రిటికల్ కేర్
* క్లినికల్ కార్డియాలజి
* గైనకాలజి
* జనరల్ సర్జరి
* ఆర్థోపెడిక్
* ఇ.ఎన్.టి.
* ల్యాపరోస్కోపి సర్జరి
* డెంటల్
* పీడియాట్రిక్
* గ్యాస్ట్రో ఎంటిరాలజి
* యురాలజి
* న్యూరాలజి
VISHNU SREE MULTI-SUPER SPECIALITY HOSPITAL
డా॥ వెంకటముని
MBBS.,MD., (General Medicine)
PGDC (Cardiology)
కన్సల్టెంట్ సీనియర్ ఫిజిషియన్
& కార్డియాలజిస్ట్
రిజిష్టర్ నెం. 45237, NABH
మద్దిమానుల దగ్గర, శ్రీరామ్ నగర్, కరకంబాడి రోడ్డు, యూనియన్ బ్యాంక్ ప్రక్కన, తిరుపతి, సెల్:95028 55357

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

చిల్లకూరు మండల ప్రజలకు డాక్టర్ డే శుభాకాంక్షలు...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వరగలి, చిల్లకూరు(మం)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతవరం PHC, చిల్లకూరు(మం)

పశువైద్యశాల, చిల్లకూరు, చిల్లకూరు(మం)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

గూడూరు పట్టణ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు డాక్టర్లకు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ ఎం. ప్రవీణ్
MBBS., MD., (PAEDIATRICS)
చిన్నపిల్లల వైద్య నిపుణులు

ఆరాధ్య చిన్నపిల్లల హాస్పిటల్

చర్చి రోడ్డు, అమరావతి హాస్పిటల్ ఎదురుగా, ఐ.సి.ఎస్. రోడ్డు,
గూడూరు, తిరుపతి జిల్లా సంప్రదించవలసిన నెం. 63005 34299

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

Proprietor
Syed Zulifikar Ali,
B.com, MBA

DOOR NO.5-2-209, SHOP NO.4, OPP: OLD TRESURY OFFICE
OLD SRIKALAHASTRI ROAD, NAIDUPETA, TIRUPATI (DIST) - 524126.

డాక్టర్స్ డే శుభాకాంక్షతో....

శిశురక్ష హాస్పిటల్

అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న
సహచర
వైద్యులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ప్రజలకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ పరమేశ్వర్,
MBBS, DCH (UK) MD,
Paeds (C.America)
PGPN (Boston)

డా॥ మాధురి,
MBBS, MS OBG (Jipmer) DNB,
Fellowship in
Reproductive Medicine

SHISHU RAKSHA HOSPITAL

Near Sri Kanakadurga Cinema Hall, Opposite Bharat Petrol Bunk
Sullurpet, Tirupati District -524121 Mob:91 8247301600

హన్విత స్పెషాలిటి హాస్పిటల్

పోస్ట్ ఆఫీస్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, సూళ్ళూరుపేట
సెల్: 83329 45024, 83329 45014

డా॥ హరిప్రకాష్ లొక్కు
ఎముకలు, కీళ్ళ వ్యాధి నిపుణులు

డా॥ నవ్యత
హోమియో జనరల్ ఫిజిషియన్

మా ప్రత్యేకతలు

- విరిగిన ఎముకలు
- కీళ్ళ నొప్పులు,
- మెడనొప్పి , నడుము నొప్పి,
- సయాటికాకు చికిత్సలు చేయబడును.
- సైడ్ ఎఫెక్ట్ లేని హోమియో వైద్యం
- దీర్ఘకాలిక తలనొప్పి, మైగ్రేన్
- డయాబెటిస్, అలర్జీ
- సైనోసైటిస్, ఆస్తమా
- కిడ్నీలో రాళ్ళు చూడబడును.

వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు, ఉత్తమ వైద్య సేవలందిస్తూ...
అందరి మన్ననలు అందుకుంటున్న
డా॥ హరి ప్రకాష్ లొక్కు గారికి మరియు డా॥ నవ్యత గారికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

హన్విత స్పెషాలిటీ హాస్పిటల్ స్టాఫ్ - సూళ్ళూరుపేట

కళ్లే ప్రపంచం

ప్రజాశక్తి-తిరుపతిసిటి: సర్వేంద్రియం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. మనిషికి కళ్లే కెమెరాలు. వాటితోనే ప్రపంచాన్ని చూడగలం. సున్నితమైన ఈ అవయవాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టరు వి.రాజ్ యశ్వంత్ తెలిపారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ జీవుల్లో నిర్మాణాత్మకంగా పది వేరు వేరు డిజైన్లలో కళ్లుంటాయి. వీటిలో 96 శాతం జంతుజాతుల్లో ఇది చాలా క్లిష్టంగా ఉంటుంది. ప్రతిబింబాన్ని స్పష్టంగా చూపించే కళ్లు నిడేరియా, మొలస్కా, కార్డేటా, అనెలిడా, ఆర్థ్రోపోడా జీవులలో కనిపిస్తాయి. జీవులన్నిటిలో కెల్లా సరళమైన కళ్లు సూక్ష్మ జీవుల్లో ఉంటాయి. ఇవి పరిసరాల్లో కాంతది ఉనిని గుర్తించి, వెలుగు, చీకట్ల మధ్య బేధాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వీటి ఆధారంగా జీవ వలయాలు నిర్దేశించబడుతాయి. క్లిష్టమైన జీవుల్లోని కళ్లు రెటీనాలోని కణాలతో మెదడకు సమాచారం అందిస్తాయి.

మానవుని కన్ను నిర్మాణం

కన్ను నిర్మాణంలో 3 పొరలు ఉంటాయి. 1.బయట పొర (దృడస్తరం), 2.మధ్య పొర (రక్తపటలం) దీనిలో అనేక రక్తనాళాలు ఉంటాయి. 3.లోపలి పొర (నేత్రపటలం) దీనినే రెటీనా, కంటిలో జ్ఞానభాగం అంటారు. కళ్లు మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగడుతాయి.

కంటి జబ్బులు

గుడ్డితనం, కండ్ల కలక, రేచీకటి, శుక్లము.

కంటి జాగ్రత్తలు

కళ్లు మనిషికి చాలా ప్రధానమైనవి. అంధాకాంమైన జీవితం ఊహించడానికి కూడా సాహషించరు. కళ్లను మనమే జాగ్రత్తగా కాపాడుకోవాలి. చదివేటప్పుడు పుస్తకం 30 సెం.మీ దూరంలో ఉంచుకోవాలి. నిటారుగా కూర్చొని చదవాలి. పడుకొని చదవకూడదు. సరిపడా వెలుతురు ఉండాలి. కదులుతున్న కుర్చీలో కుర్చొని చదివితే కళ్లకు శ్రమ కలుగుతుంది. టెలివిజన్(టివి) చూస్తున్నడప్పుడు ఒక గంటకు మించి విడవకుండా టీవీ చూడటం మంచిది కాదు. టీవీ చూస్తున్నప్పుడు శరీరాన్ని పలు రకాలుగా భంగిమల్లో ఉంచడం చాలా మందికి అలవాటు, అయితే వెన్నెముకకి ఊతమిచ్చే కుర్చీలో కుర్చొని టీవీ చూడటం కంటికి మేలు చేస్తుంది. చీకటిగా ఉన్న గదిలో కూర్చొని టీవీ చూడకూడదు. టీవీ చూస్తున్నప్పుడు సరిపడా వెలుతురు ఉండాలి. లైట్లు కూడా టీవీ వెనకవైపు ఎత్తులో ఉంటే మంచిది. కంప్యూటర్‌తో పని చేస్తున్నప్పుడు కంప్యూటర్ తెర మధ్య భాగానికి కాస్త పైన మీ చూపు ఉంటే మంచిది. రెప్ప వేయ కుండా పని చేయడం మంచిది కాదు. తరుచుగా రెప్పలు వేస్తూ ఉండాలి. నిరంతరం పని చేయకుండా మధ్యలో విరామం ఇవ్వాలి. కాళ్లు నేలమీద ఆనిచ్చి వెన్నెముక నిటారుగా ఉంచి కూర్చోవాలి. మీ దృష్టి మరీ అంత తీక్షణంగా ఉండకూడదు. మరింత కాంతివంతంగా కనిపిం చేలా మానిటర్ లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలి. మానిటర్ మీద యాంటి గ్లేర్ స్క్రీన్ ఏర్పాటు చేసుకుంటే మం చిది.



మీరు ఎక్కువుగా కంప్యూటర్ ముందు పని చేసేవారైతే మీ కళ్లు ఎక్కువగా అలసటకు గురవుతాయి. ఆ సమయంలో ఈ 20-20-20 రూల్స్‌ని పాటించండి. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి మీరు బ్రేక్ తీసుకుని కంప్యూటర్‌ని కాకుండా 20 మీటర్ల దూరంలో ఉన్న ఏదైనా వస్తువుని 20 సెకన్లు చూడండి. ఇదే 20-20-20 రూల్. ఇది కళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది. బండినడిపేటప్పుడు సన్ గ్లాసెస్‌ని వాడాలి. సూర్యుని నుంచి వచ్చే అతి నీలలోహిత కిరణాలు, యువి కిరణాలు తాకిడికి కళ్లకు హానికలగకుండా, దుమ్ము, ధూళి పడకుండా కళ్లకు రక్షణగా ఉంటాయి. రాత్రు లు బండి నడిపేటప్పుడు యాంటీ గ్లేర్‌గ్లాస్లు వాడాలి. ఎదురు గా వచ్చే వాహనాల లైట్ల కాంతిని తగ్గించి రక్షణ కల్పిస్తాయి.

కొన్ని కంటి వ్యాయామాలు

తలను బాగా విశ్రాంతిగా ఉంచి చూపును కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి పూర్తిగా చివరికి తిప్పాలి. కనుగుడ్లు ఈ ప్రక్క నుంచి ఆ ప్రక్కకు, ఆ ప్రక్క నుంచి ఈ ప్రక్కకు తిప్పాలి. తలను విశ్రాంతిగా ఉంచి చూపును సవ్యదిశలో, అపసవ్య దిశలో తిప్పాలి. ఇలా 3 సార్లు చే యాలి. తలను ఏ మాత్రం కద ల్చకుండానే వీలైనంత పైకి, కిందకి చూడాలి. తలను నిటా రుగా ఉంచి చూపును పైకి తిప్పుతూ పూర్తి కుడివైపు నుంచి చూడండి, అలాగే చూపును కిందకి దించి పూర్తిగా ఎడమ వైపు నుంచి చూడండి. మన కంటిలో 6 కండరాలు ఉంటాయి. ఇవి కనుగుడ్డును కదల్చడానికి సహాయపడుతాయి. కనుగుడ్డు కదల డానికి కంటిలోని 6 కండరాలు సహకరిం చాలంటే ఈ వ్యాయామాలు చేయాలి.

నేత్రదానం

ప్రస్తుతం మనదేశంలో 12 లక్షల మందికి కార్నియాలు (నల్లగుడ్డు) అవసరం. అంతేకాకుండా ప్రతి సంవత్సరం మరో 40 నుంచి 50 వేల మందికి అదనంగా అవసరం వస్తోంది. కంటిలో అన్ని భాగాలు బాగా ఉండి కేవలం నల్లగుడ్డు దెబ్బతిని అంధత్వం వచ్చిన వారికి నేత్రదానంతో సేకరించిన కార్నియాలు అమర్చుతారు. తర్వాత వారు అందరిలా చూడగలుగుతారు. నేత్రదానం చేయడానికి ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు ఫోన్ చేస్తే వారే అక్కడికి వచ్చి నేత్రాలను సేకరిస్తారు. వాటిని అవసరమైన వారికి శస్త్రచికిత్స ద్వారా ఏర్పాటు చేస్తారు. ఈ విధానం అంతా పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేస్తారు. సేకరించిన నేత్రాలు తమ దగ్గరున్న జాబితాలోని వ్యక్తులకు సరిపడకపోతే ఇతర బ్యాంకులకు పంపిస్తారు. కార్నియా ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒకరూ నేత్రదానం చేయవచ్చు. ఎలాంటి వయోపరిమితి లేదు. కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు, రక్తపోటు ఉన్న వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, కళ్లజోడు పెట్టుకునేవారు, ఉబ్బసం వ్యాధి ఉన్నవారు కూడా చేయవచ్చు. హెచ్ఐవి, ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారు, పచ్చకామెర్లకు గురైన వారు, రేబీస్(కుక్కకాటు వలన) వ్యాధిగ్రస్తులు, బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారు, మెదడువాపు జబ్బు ఉన్న వారు, కార్నియల్ మచ్చలు, రెటినోబ్లాస్టోమా ఉన్న వారు నేత్రదానం చేయకుడదు. నేత్రదానం చేయడానికి ఆసక్తి ఉన్న వారు నిర్ణీత దరఖాస్తులో ప్రమాణ పత్రాన్ని పూర్తిచేసి ఇవ్వాలి. దాని మీద నేత్రదానం చేసే వ్యక్తికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులు సాక్షి సంతకం పెట్టాల్సి ఉంటుంది. వారికి గుర్తింపు కార్డులు అందజేస్తారు. వ్యక్తి మృతిచెందిన వెంటనే నేత్రదానం చేస్తామని ఆ కుటుంబ సభ్యులు సంబంధిత ఆసుపత్రులకు తెలియజేయాలి. మృతి చెందిన వ్యక్తి నుంచి ఆరు గంటల లోపు నేత్రాలను తీసుకోవాల్సి ఉంటుంది. సమాచారం తెలియగానే సంబంధిత ఆసుపత్రుల వైద్య బృందం అక్కడికి చేరుకుంటుంది. అప్పటి వరకు మృతుని నల్లగుడ్డు ఎండిపోకుండా చూడాలి. రెండు కళ్లు మూసి తడిగుడ్డ పెట్టడం మంచిది. తలకింద తలగడపెట్టి తల ఎత్తుగా ఉండేలా చూడాలి. ప్యాన్ వేయకూడదు. ఏసీ సౌకర్యం ఉంటే ఆ గదిలో ఉంచవచ్చు. మృతి చెందిన వ్యక్తి నుంచి సేకరించిన కార్నియాలను అవసరమైన వ్యక్తులకు 72 గంటల లోపు ఏర్పాటు చేయాలి. పెద్ద ఆసుపత్రుల్లో సౌకర్యాలు ఉన్న చోట నాలుగు రోజుల వరకు నిల్వ చేయవచ్చు.ప్రజలు నేతద్రానంపై అవగాహన పెంచుకుని, తోటి వారికి సహాయపడాలి. కంటి సమస్యలను అశ్రద్ధ చేయకుండా వైద్యులను సరైన సమయంలో సంప్రదించి, కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఏదైన కళ్ల సమస్య ఉన్న వారు అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్న యస్ఐ హాస్పిటల్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉద్యమం నుంచి వైద్య రంగంలోకి...

ప్రజాశక్తి-తిరుపతి సిటి

భూర్జువ ప్రభుత్వాల వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణాయాలపై ఉద్యమించిన ఆయన వైద్యరంగంలోకి ప్రవేశించి, సమాజానికి నిరంతర సేవలందిస్తున్నారు ప్రముఖ అనస్థిషియా డాక్టరు బత్తల కిషోర్. కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న డాక్టరు కిషోర్ డాక్టర్డేను పురస్కరించుకుని పలు విషయాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు. అవి వారి మాటల్లోనే...

నెల్లూరు జిల్లా బిట్రగుంటలో మాల్యాద్రి, శాంతమ్మ దంపతలకు మొదటి సంతానంగా జన్మించారు. డాక్టరు బి.కిషోర్. బిట్రగుంటలోని రైల్వే ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నారు. కావలిలో ఇంటర్ పూర్తిచేసి, తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. అప్పటి కాలంలో బిట్రగుంట పరిధిలో ఎంబిబిఎస్ వైద్యుడు లేకపోవడం, సమీపలో సరైన ఆసుపత్రులు లేకపోవడంతో ఆ చుట్టుపక్కల ప్రజలు ఆరోగ్య సమస్యలతో చాలా ఇబ్బంది పడేవారు. స్వతహాగ కమ్యూనిస్టు బావాల కల్గిన కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు, ఆయన తండ్రి మాల్యాద్రి ఆయన్ని వైద్యరంగం వైపు ప్రోత్సహించారు. వైద్య రంగంలో విద్యనబ్యసించి, మంచి వైద్యనిపుడిగా ఉంటూ ప్రజలకు ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తన తండ్రి చెప్పిన మాటలతో ఆయన వైద్యరంగంలోకి ప్రవేశించారు. డాక్టరు హేమలతను 2013లో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె తిరుపతి శ్రీవెంకటేశ్వర రామ నారాయణ రుయా గవర్నమెంట్ హాస్పిటల్ (రుయా)లో ఫిడియాట్రిక్‌గా సేవలందిస్తున్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఎస్ఎఫ్ఐ సభ్యుడుగా చేశారు. అప్పట్లో ఎస్వి ఎంసి ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్లు నిర్వహించేన సమ్మెలో కీలకంగా వ్యవహరించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక, ప్రజానాట్యమండలిలో పని చేశారు. మరో వైపు వైద్యరంగంలో పిజి కోర్సును పూర్తి చేసి అనస్థిషియాగా పట్టాపొందారు. అప్పటి నుంచి తిరుపతి కేంద్రంగా శ్రీరమాదేవి ఆసుపత్రిలో అనస్థిషియాగా సేవలందించారు. ఇటీవల ప్రపంచాన్ని ఒణికించిన కరోనా సమయంలో వేమన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో మంగళం వద్ద నిర్వహించిన ఐసోలేషన్‌లో తమ సేవలందించి, సుమారు 150 నుంచి 200 మందికి ఉపశమనం కల్పించారు. తన కుటుంబం మొత్తం ఆ సమయంలో కోవిడ్ బారిన పడినా,

మండంసార్న ఆయనికి కోవిడ్ వచ్చిన, మూడో సారి ప్రాణపాయంస్థితిలో ఇబ్బంది పడినా కోలుకున్న తర్వాత కూడా కోవిడ్ బాదితులకు సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి మథర్ థెరిస్సా అవార్డును అందజేశారు. అటు వైద్యరంగంలో ఉంటూనే మరో పక్క సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అనేక వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఇంకోపక్క కమ్యూనిస్టు ఉద్యమంలోనూ తాను చురుగ్గా పాల్గొనేవాడు. ప్రస్తుతం ఆయన విష్ణుశ్రీ ఆసుపత్రిలో ఐసియు ఇన్‌చార్జిగా సేవలందిస్తున్నారు. ఆయన వద్ద స్వతత పొందిన అనేక మంది రోగులు ఆయన సేవలను నిత్యం కొనియాడుతుండడం గమనార్హం.

ఆర్థో సమస్యలను అశ్రద్ధ చేయవద్దు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆర్థో సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని, సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రముఖ కీళ్ళ, ఎముకల వ్యాధి నిపుణులు డాక్టరు ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని డాక్టరు ఎన్.పూర్ణ చంద్రరావు ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనను కలిసిన వృద్ధులలో కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయన్నారు. వంద సంవత్సరాలు పని చేయాడానికి డిజైన్ చేసిన మన కీళ్ల ప్రస్తుతం 50 సంవత్సరాలుకే అరిగిపోతున్నాయన్నారు. వయసుతో పాటు మార్పులు రావడం సహజమైనప్పటికి కీళ్లు ఊహించినదాని కంటే ఎక్కువగానే పాడవుతున్నాయన్నారు. ఒక్కప్పుడు బాగా వృద్ధ్యాప్యం వచ్చాక కీళ్ల అరుగుదల వల్ల నడవలేక, కాళ్ల నొప్పులతో బాధపడేవారని దీనికి పెద్దగా చికిత్సలు కూడా చేయించుకునే వారు కాదని పేర్కొన్నారు. ఆస్టియో అర్థరైటిస్ వృద్ధులకే పరిమితం కాదని కీళ్ల ఆరోగ్యం క్షిణతపైనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దేశంలో ప్రతి ముగ్గురు లోనూ ఒకరు అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. అస్టియా అర్థరైటిస్ రావడానికి ప్రధానంగా మారిపోయిన జీవన శైలే కారణమన్నారు. ఉదయాన్నే లేచిన దగ్గర నుంచి ఉరుకులు, పరుగులతో జీవనం సాగించడం, అధిక బరువు సమస్య ఒబిసిటి(స్థూలకాయం) వంటి సమస్యలు చుట్టుముట్టడం జరుగుతాయన్నారు. దీనికి తోడు కీళ్లు మోయలేనంతగా బరువు పెరగడం మరో కారణమని పేర్కొన్నారు. గతంలో కీళ్లకు గాయాలై ఉంటే తర్వాత దశలో ఈ వ్యాధి వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. ఆటలు శారీర ఆరోగ్యానికి అవసరమైనా ఒక స్థాయికి మించి ఆడడం వల్ల కీళ్లు అరిగిపోతాయన్నారు. ఆటగాళ్లకు నొప్పి ఎక్కువయ్యాక ఆటలను ఆపేస్తారని తర్వాత బరువు పెరిగిపోతున్నారు. నొప్పి తీవ్ర రూపం దాల్చగానే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆస్టియో అర్థరైటిస్ సమస్య పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా వస్తుందన్నారు. తుంటి కంటే మోకాళ్లకు ఆస్టియో అర్థరైటిస్ సమస్యలు ఎక్కువగా ఉంటుందన్నారు. అర్థరైటీస్ సమస్య ఎక్కువగా వృద్ధాప్యంలో వస్తుందని చాలా మంది బావిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితిల్లో 45 నుంచి 55 ఏళ్ల వయస్సు ఉన్న వారిలో ఎక్కువగా ఈ సమస్య కనబడుతుందన్నారు. మరి కొందరు శరీరానికి ఏ మాత్రం శ్రమకలగకుండా జీవనశైలితో, అధిక బరువు సమస్య ద్వారా కీళ్ల నొప్పులకు దారి తీస్తుందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొంటే సమస్యను కొంత వరకు నివారించవచ్చన్నారు. క్యాలుష్యం తగ్గడం ద్వారా ఎముకల పటిష్టత కోల్పోతాయన్నారు. దీంతో గాయాలై త్వరగా మానకపోవడం, ఇతరిత్ర సమస్యలు వస్తాయన్నారు.. ఇలాంటి వారికి స్పైన్స్ సర్జరీ ద్వారా ఎముకల్లో పటిష్టతను పెంచేందుకు సిమెంట్‌ను పంపుతామన్నారు.. తమ హస్పటల్‌లో జాయింట్ రీప్లేస్‌మెంట్ ఆధునిక పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో అమర్చతామన్నారు.

డాక్టరు పూర్ణచంద్రరావు

తప్పనిసరి పరిస్థితిలో పేషెంట్‌లోని వ్యాధి తీవ్రతను బట్టి మాత్రమే తమ హాస్పటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. వివరాలకు 8886686999, 8886685999 ఫోను నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు

ఫ్రాక్చర్ క్లినిక్ (ఆర్థోపెటిక్ ట్రామెలాజి). విరిగిన ఎముకలకు సి-ఆర్మం సహాయంతో శస్త్ర చికిత్సలు. అతకని ఎముకలకు రష్యన్,ఇటలీ పద్ధతి ద్వారా శస్త్రచికిత్సలు. విరిగిన ఎముకలకు ఆపరేషన్ లేకండా సరికొత్త కాస్టింగ్ మెటీరియల్, పంక్షనల్ బేసిస్ ద్వారా చికిత్సలు. కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు(టోటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్). అరిగిన కీళ్లకు స్టేట్‌ఆఫ్‌ద ఆర్ట్ టెక్నాలజీ ద్వారా మోకాలు, తుంటి, భుజముల కీళ్ల మార్పిడితో శస్త్ర చికిత్సలు. యుక్తవయసులో అరిగిన కీళ్లకు బిహెచ్‌ఆర్ శస్త్ర చికిత్స.

వెన్నుముక శస్త్ర చికిత్సలు

సయాటికా, డిస్క్ ప్రొలాప్స్‌లకు ఆపరేషన్ లేకుండా(ఫిజికల్ అండ్ ఎక్సైర్‌సైజ్ థెరఫీ), ఆపరేషన్ ద్వారా చికిత్స. ఆర్థోస్కోపి. కెమెరా సహాయంతో కీళ్ల సమస్యలను తెలుసుకొని శస్త్ర చికిత్సలు. పిడియోట్రిక్ అర్థోఫెడిక్స్. చిన్న పిల్లలో అంగవైకల్యమునకు (వంకర కాళ్ల పోలియో సిరిబ్రల్ పాలసి) శస్త్ర చికిత్స. లింబ్‌లెంగ్‌ధీనింగ్ సర్జరీలు. హ్యాండ్ సర్జరీ. ఎక్స్‌రే(హైఫ్రీక్వెన్సీ 300ఎంఎ) సౌకర్యం. ఫిజియోథెరపి సౌకర్యం. క్లినికల్ ల్యాబ్ సౌకర్యం. ఫార్మసి, 24 గంటలు యాక్సిడెంట్ వంటి అత్యవసర కేసులను చూడబడును. అంబులెన్స్ సౌకర్యం కలదు.

పక్షవాతం లక్షణాలను గుర్తిస్తే...

గంటల వ్యవధిలో చికిత్స

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పక్షవాతం లక్షణాలను త్వరగా గుర్తించగలిగితే గంటల వ్యవధిలోనే చికిత్స అందించి నయం చేయవచ్చని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టరు ఎం.రేవంత్‌రెడ్డి తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పక్షవాతం అత్యవసర చికిత్స అని, పక్షవాతానికి గురైన వారు వారికొచ్చిన లక్షణాలను తెలుసుకుని వైద్యులను సంప్రదిస్తే మామూలు స్థితికి రావచ్చని తెలిపారు.

ఇలాంటి లక్షణాలు..

పక్షవాతానికి గల లక్షణాలు ముందుగా గుర్తించాలన్నారు. ఉన్నటుండి మాట తడబడడం, మోహం ఒంకర్లు తిరగడం, చేతులు, కాళ్ల తిమ్మిర్లు పడుతూ గతి తప్పడం. చూపు కనపడకుండా పోవడం, నడవడంలో పట్టు లేకపోవడం వంటి లక్షణాలను వెంటనే గుర్తించాలని, ఇలా గుర్తించిన లక్షణాలను మొదటి మూడు గంటల్లో వైద్యునికి చూపించాలన్నారు.

వైద్యం...

పక్షవాతానికి గురైన రోగికి వెంటనే మెదడును స్కాన్ చేసి రక్తపు గడ్డలను కరిగించే మందులను ఇవ్వడంతో రోగి సాదారణ స్థితికి చేరుకుంటారు. రేవంత్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో పక్షవాతానికి మంచి ఆధునూతన వైద్య పరికరాలతో వైద్యం అందిస్తామన్నారు. సాధారణంగా మదుమేహం, రక్తపోటు, ఊబకాయం ఉన్న వారిలో పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువుగా ఉంటాయన్నారు. పక్షవాతం వంశపార్యంపరంగా వచ్చే అవకాశాలు లేకపోలేదు. మధుమేఊహం, రక్తపోటును అదుపులో ఉంచడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం. వ్యాయామాలు చేయడం, ఆహార నియమాలు పాటించడం వల్ల పక్షవాతాన్ని నిలువరించే అవకాశం ఉందన్నారు.

పూర్తి సాధారణ స్థితికి..

పక్షవాతం వచ్చిన రోగి తిరిగి సాధారణ స్థితికి రావాలంటే వైద్యుల సూచన మేరకు ఫిజియోథెరపి వ్యాయామాలు చేసుకోవాలన్నారు. సాదారణ పరిస్థితికి వచ్చే వరకు వైద్యులు పర్యవేక్షణలో మందులు వినియోగించాలన్నారు. నాటు మందులు, పసరు మందులపై ప్రామాణిక పరీక్షలు జరగనందున శాస్త్ర సమ్మతం కాదన్నారు.

మైగ్రేయిన్...

మైగ్రేయిన్ తలనొప్పి సమాజంలో అతి సాధారణమైన తలనొప్పి అన్నారు. మన దేశంలో 20 -25 కోట్ల మంది బాధితులు ఉన్నారన్నారు. 15-45 సంవత్సరాల వయస్సు మహిళల్లో సాధారణంగా వచ్చే ఈ తలనొప్పి, మగవారిలోనూ, చిన్నపిల్లల్లో కూడా వస్తుందన్నారు. నూటికి 70శాతం కుటుంబాలలో మైగ్రేయిన్ వస్తుందన్నారు. తలనొప్పితో పాటే వాంతి, వాంతి వచ్చినట్లు ఉండడం, ధ్వని, కాంతి వలన ఇబ్బంది. తల కదిలించిన్నప్పుడు తలనొప్పి ఎక్కువ అవడం వంటివి ప్రధాన లక్షణాలు. మైగ్రేయిన్ తలనొప్పి తలలో ఏ బాగంలోనైనా రావచ్చు. ఒక వైపే రావాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పులు, గట్టి శబ్దాలు, ఘాటు వాసనలు, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, సయానికి తినకపోవడం మొదలైనవి మైగ్రేయిన్ తలనొప్పి ప్రేరేపిస్తుందన్నారు. మైగ్రేయిన్ తలనొప్పిని తగ్గించేందుకు మా ఆసుపత్రిలో మంది వైద్యం, మందులు లభ్యమవుతాయన్నారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేకతలు...

పక్షవాతం, మూర్ఛవ్యాది, మైగ్రేన్, తలనొప్పి, మానసిక ఒత్తిడి, కండరాలు బలహీనత, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, మంటలు, నరాల సజబ్బులు, నరాలు లాగుట, కళ్లు తిరుగుట, సృహకోల్పోవడం, మూతి ఒంకర పోవడం, మెదడు, వెన్నుపూస ఇన్‌పెక్షన్లు, చేతులు కాల్లు వణష్ట్రకుట, నిద్ర సమస్యలు, మాయస్తీనియా గ్రేవిస్, మల్టీపుల్ స్కిరోసిన్, మోటార్ న్యూరాన్ ఆవ్యధులకు ప్రత్యేక ఆదునిక చికిత్సలు రేవంత్ న్యూరో కేర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం కల్గిన వైద్య పరికరాలతో వైద్యం అందరికి అందుబాటులో ఉన్నాయన్నారు. దీన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9912806086, 0877 2226086 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

దంతక్షయ నివారణకు చిరునామా

'ప్రణు' హాస్పిటల్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సరికొత్త సాంకేతిక పరికరాలతో నాణ్యమైన వైద్యం అందిస్తూ దంతక్షయ నివారణకు 'ప్రణు' డెంటల్ హాస్పిటల్ చిరునామాగా నిలిచిందని ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు ప్రసాద్ ప్రతీత్ తెలిపారు. స్తానిక ఓల్డ్ మెటర్నటీ ఆసుపత్రి రోడ్డులోని ప్రణు దంత వైద్యశాలలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మనిషి సహజ సిద్ధమైన పళ్లను పదిలంగా చూసుకోవడానికి నేడు కొన్ని పద్ధతులను తప్పక పాటించాలన్నారు. నేడు పళ్ల అమరికలో నూతన టెక్నాలజీతో శాశ్వత అమరికలు చేయోచ్చన్నారు. కృత్రిమ దంతాలు అమరిక ఈనాటిది కాదనీ, ద్వాపర యుగంలోని మహాభారత సమయంలో శ్రీకృష్ణుడికి కర్ణుడు బంగారు పన్ను చేయించారని పురాణాలు చెబుతున్నాయన్నారు. క్లిబ్‌ల స్థానంలో నేడు అనేక మార్పులు సంతరించుకుంటూ పింగాని పళ్లను అమర్చే స్థాయికి ఎదిగామన్నారు.

సిబిసిటి విధానం ద్వారా...

సిబిసిటి విధానం ద్వారా రోగి దవడ ఎముకలు నిర్మాణాన్ని ఎక్స్‌రే తీసి పూర్థిస్థాయిలో అంచనా వేసుకుని తదనుగుణంగా ఇమ్‌ప్లాంట్‌ను అమర్చుతున్నామన్నారు. అమర్చిన ఇమ్‌ప్లాంట్‌పైన కృత్రిమ దంతాల ఏర్పాటుకు కాడ్ క్యామ విధానం, 3డి ప్రింటింగ్, 3డి మిల్లింగ్ లేజర్ విధానాల ద్వారా లోపాలు లేని దంతాలను తయారు చేస్తున్నామన్నారు. దంత వైద్యంలో రూట్ కెనాల్ ట్రిట్‌మెంట్ విధానంలో ఉపయోగించే పరికరాల్లో గొప్ప మార్పులు సంతరించుకున్నాయని తెలిపారు. ఎత్తు పళ్లను సరిచేయడంలో నోటిలో క్లిబ్‌ల అవసరం లేకుండా క్లీన్ డ్లైజర్స్ విధానం ద్వారా రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చికిత్సను చేసి, పళ్ల వరుసను సరిచేస్తున్నామన్నారు.

డెప్లోరిన్ పద్ధతి ద్వారా..

పళ్ల పరుసపై గారలు కడుతాయి.

ముఖ్యంగా నీటిలో ఫ్లోరిన్ శాతం అదజకంగా ఉండే అనంతపురం, నల్గొండ వంటి ప్రాంతాల్లో ప్రజలు ఈ సమస్యలు ఎక్కువుగా ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలను పరిస్కారం కోసం డెఫ్లోరిన్ పద్ధతి ద్వారా నివారించవచ్చన్నారు. తమ ప్రణు దంత వైద్యశాలలో అనేక దంత సమస్యలు పరిష్కారం దొరుకుతుందన్నారు. సరికొత్త సాంకేతిక పరికరాలతో, అత్యాధునిక వైద్య పద్ధతిలో నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. అతి తక్కువ ఫీజులతో, అందరికి అందుబాటులో దంత వైద్యం లభిస్తుందన్నారు. వివరాలకు 900160981 ఫోన్ నెంబరను సంప్రదించాలని కోరారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న సహచర వైద్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
కుప్పం ఏరియా హాస్పిటల్
కుప్పం హాస్పిటల్ సిబ్బంది మరియు డాక్టర్స్
చిత్తూరు జిల్లా.

భక్తిశ్రద్ధలతో కొలుపు దేవరలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి గ్రామంలో శుక్రవారం కొలుపు దేవరాలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది జూన్ చివరి వారంలో కొలుపు దేవరలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే క్రమంలో గ్రామంలో దేవర పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధులలో ఊరేగించారు. గ్రామంలోని యువకులు కత్తి సాము చేస్తూ భక్తులను అలరింపజేశారు. చెన్న మల్లయ్య తాతకు నిర్వహించే కొలుపు దేవరలను గ్రామంలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ ఎస్. తేజేశ్వరి,
(DDO& Civil Assistant Surgeon)
వైద్యాధికారిణి తొట్టంబేడు (మం),
డా॥ సి. లహరిణి, CAS
వైద్యాధికారిణి తొట్టంబేడు (మం),
డా॥ టి. శ్రీసాయిపూజ, CAS
వైద్యాధికారిణి తొట్టంబేడు (మం),
ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది - తొట్టంబేడు మండలం

SRI PRIYA NURSING HOME
A MULTISPECIALITY HOSPITAL
AP Vajravelu Chetty Street, Kuppam-517425
Ph: 08570-255136, Fax: 256076

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని
సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు
కుటుంబ సభ్యులకు
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు

డా॥ డి. సుధీర్
MS., DNB (Gen)
Kuppam

With Best Compliments from...
PRANU DENTAL HOSPITALS
New # 15-33, Karveti Nagaram Road, Puttur - 517 583, Chittoor District A.P
6-1- 42, Old Meternity Hospital Road, R.S. Garden (Near Bhavani Nagar Circle) Tirupati - 517501.
Dr.V.Prasad, M.D.S
Prosthodontist - Regd.No. A-682,
Former Member- A.P. State Dental Council, Cell : 9393627932
Dr.(Mrs) B. Anuradha, B.D.S
Regd.No. A-892, Cell : 96523 88009
Dr. G. Pratheeth, M.D.S
Regd.No. A-136908, Cell : 90001 60981
EHS సౌకర్యం కలదు

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
VENKATARAMANA HEART & MATERNITY HOSPITAL
10-3-206/A3/A,Reddy & Reddy Colony, TIRUPATHI-1. Ph.: 0877-2258183,9490109100,9492458183.

డా॥ సి. వెంకటరమణ
M.D., D.M. (Cardiology)
Senior Interventional Cardiologist
Ex. Asst. Professor, NIMS (Hyderabad)
Ex. Asst. Professor, SVIMS (Tirupati)
డా॥ ఆర్. నిరుపమ
M.B.B.S., D.G.O., M.B.A. (Hosp.Admn.)
Consultant Gynaecologist & Obstetrician
Ex. Consultant, Padmavathi Mahila University.
24 Hours EMERGENCY
Govt. Approved Family Planning Centre
APSPDCL & గవర్నమెంట్ ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ సౌకర్యము కలదు
గుండె పోటు వచ్చిన వారికి 24 గంటల లోపు ఉచితంగా స్టెంట్ అమర్చు సదుపాయము

DEPARTMENTS
Cardiology
Cardiothoracic Surgery
Gynaecology & Obstetrics
General Surgery
General Medicine
ఉచితంగా బైపాస్ సర్జరీ మరియు గుండె ఆపరేషన్లు చేయబడును

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
అవాంతరాలను లెక్కచేయక
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న
సహచర వైద్యులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ సురేఖ
యాదమరి ఆరోగ్య వైద్యాధికారి
యాదమరి
డా॥ అనిల్ కుమార్ నాయక్
యాదమరి ఆరోగ్య వైద్యాధికారి,
యాదమరి

ప్రజాశక్తి

శనివారం 1 జులై 2023 8 పేజీలు

తిరుపతి చిత్తూరు



ట్రూఅప్, సర్‌ఛార్జీ, కస్టమర్ ఛార్జీల పేరుతో దోపిడీ

విద్యుత్ భారాలపై కన్నెర్ర

జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం

స్మార్ట్‌మీటర్లను తక్షణం రద్దు చేయాలి

జిల్లాల్లో వామపక్షాల 'నిరసన' హోరు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, చిత్తూరు అర్బన్

ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించకపోతే వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని వామపక్షాల ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యాప్తంగా నిరసన హోరు వెల్లడయ్యింది. ట్రూఅప్, సర్‌ఛార్జీ, కస్టమర్ ఛార్జీల పేరుతో భారాలను మోపడం అన్యాయమని నేతలు ఉద్ఘాటించారు. స్మార్ట్‌మీటర్లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తిరుపతిలో సిఎండి కె.సంతోషరావుతో మీటర్ రీడర్ కార్మికులు, సిఐటియు నేతలతో చర్చలు జరిపారు. కార్మికులు తమ దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మీటర్ రీడర్లకు 9 రోజుల పని విధానాన్ని తప్పనిసరిగా అమలు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. ఇకపై కార్మికులకు వచ్చే ఆదాయాన్ని కార్మికుల అకౌంట్లకు నేరుగా వేస్తామని చెప్పారు.

తిరుపతి సిటీ... శుక్రవారం తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ, సుసి(సి), కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ట్రూఅప్, సర్, కస్టమర్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం వినియోగదారులను దోచుకుంటుందన్నారు. పాదయాత్రల సందర్భంగా 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని ప్రకటించిన జగన్మోహన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన తరువాత 11 సార్లు ఛార్జీల భారం మోపారన్నారు. మే నెలలో వచ్చిన బిల్లులు మాత్రమే ఒక్కో ఇంటికి 500 పైగా అదనంగా బిల్లులు

(నిరసనలు 2లో..)

తిరుపతిలో..

చిత్తూరులో..

సర్జన్లకు నైపుణ్యం పెరుగుతుంది

ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ సభలో టీటీడీ ఈవో

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రపంచ స్థాయి వసతులతో అభివద్ధి చేసిన బర్డ్ ఆసుపత్రి దేశంలోని అనేక క్లిష్టమైన సర్జరీలకు రెఫరల్ ఆసుపత్రిగా తయారైందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. గ్రాండ్ రిడ్జ్ హోటల్లో శుక్రవారం ఆయన బర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలో ఇలాంటి సమ్మిట్‌లు అరుదుగా జరుగుతాయని, అందులోనూ 10 నుండి 12 మాత్రమే లైవ్ సర్జరీలు చేస్తారని చెప్పారు. బర్డ్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న సమ్మిట్‌లోనే 22 లైవ్ సర్జరీలు నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. దేశంలో పేరొందిన టాప్ 20 ఆర్థో సర్జన్లు ఇక్కడికి వచ్చి సర్జరీలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది సర్జన్లు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి సమ్మిట్‌లు సర్జరీల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడతాయని ఆయన తెలిపారు. బర్డ్‌లో క్లిష్టమైన, అరుదైన ఆపరేషన్లే కాకుండా సెరిబ్రల్ పాల్సీ తో పాటు ఇతర క్లిష్టమైన ఆపరేషన్లను పేదలకు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. దేశం లోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్ కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన వివరించారు. సమ్మిట్ లో పాల్గొన్న సర్జన్లు సైతం బర్డ్ లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి, రవాణా, భోజనం, తిరుమల స్వామివారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని ఈవో చెప్పారు. సమ్మిట్‌ను చక్కగా నిర్వహిస్తున్న బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బందాన్ని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ కష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పటంలో బర్డ్ ఆసుపత్రికి

2లో

వెంగమ్మను బలి చేశారా..?

టిటిడి ఉన్నతాధికారి కక్షసాధింపుల్లో భాగమేనా..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్ సంస్థ మొత్తం ఓ ఉన్నతాధికారి కనుసన్నల్లో నడవాలని ఆయన కోరిక. ఆ స్విమ్స్ డైరెక్టర్ వెంగమ్మ ఆయన మాట వినలేదని, విభేదించారని ఆమె తొలగింపు కారణమయ్యిందని సర్వత్రా చర్చ నడుస్తోంది. స్విమ్స్‌లో శ్రీ పద్మావతి మెడికల్ కాలేజీ తీసుకురావడంలో వెంగమ్మ కృషి అభినందనీయం. అంతేకాకుండా ఐసియు, పడకల విస్తరణకు ఎంతో కృషి చేశారు. స్విమ్స్ యూరాలజీ విభాగంలో అధిపతిగాపనిచేస్తున్న వెంగమ్మ అప్పటి డైరెక్టర్ సుబ్రమణ్యం తరువాత ఆమెకు డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. 2010 నుంచి రెండేళ్లపాటు, 2012 నుంచి రెండేళ్లపాటు స్విమ్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2019, సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకూ ఆమె కొనసాగారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సైతం వెంగమ్మ సేవలను ప్రశంసించేవారు. స్విమ్స్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఇటీవల కాలంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు టిటిడి ఉన్నతాధికారికి కంటగింపుగా మారాయి. ఈ నేపథ్యంలోనే ఆమె ఉద్యోగ విరమణ సాదాసీదాగా జరిగిందని చెప్పవచ్చు. తనపై కక్షసాధింపుగా ఇలా చేయడాన్ని 'సన్మానాలను' సైతం ఆమె తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో నూతన డైరెక్టర్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కక్షసాధింపులో భాగమే వెంగమ్మ బలయ్యారని స్విమ్స్‌లో చర్చ నడుస్తోంది.

స్విమ్స్ డైరెక్టర్‌గా సదా భార్గవి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: టీటీడీ జేఈవో సదా భార్గవి శుక్రవారం సాయంత్రం స్విమ్స్ ఫుల్ అడిషనల్ చార్జ్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించారు. స్విమ్స్ డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ వెంగమ్మ శుక్రవారం ఉద్యోగ విరమణ

చేశారు. డైరెక్టర్‌గా, విసిగా కొనసాగుతున్న ఆమె స్థానంలో సదా భార్గవిని నియమిస్తూ టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శ్రీపద్మావతి విశ్రాంతి గహంలో డాక్టర్ వెంగమ్మ నుండి సదా భార్గవి బాధ్యతలు స్వీకరించారు.

(మొదటి పేజీ తరువాయి)

సర్జన్లకు నైపుణ్యం పెరుగుతుంది

చోటు సంపాదించే రోజు రాబోతోందని చెప్పారు. కొత్త సర్జన్లు ఇక్కడి కొచ్చి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మాన్ హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీలో నూతన పరిజ్ఞానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మిట్ కొత్త సర్జన్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ మల్హోత్రా మాట్లాడుతూ కీళ్ల మార్పిడి, మోకాలి మార్పిడికి సంబంధించి దేశవ్యాప్తంగా నిపుణులుగా ఉన్న వైద్యులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి పేదరోగులకు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. మొదటి రోజు స్విట్జర్లాండ్ లోని సీరమ్ టెక్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మ్యాన్, కోల్ కతా అపోలోకు చెందిన డాక్టర్ బి.డి ముఖర్జీ, సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కష్ణ, బెంగళూరులోని ఎస్టర్ వైద్యులు డాక్టర్ జెవి.శ్రీనివాస్, కోయంబత్తూర్‌లోని గంగ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, హైదరాబాదులోని కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజేష్ మల్హోత్రా సదస్సులో ఉపన్యసించారు. జేఈవో సదా భార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్, తిరుపతి ఆర్థో పెడిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పూర్ణ చంద్ర రావు, సహ అధ్యక్షులు డాక్టర్ విష్ణుకుమార్ పాల్గొన్నారు. బర్డ్ ఆసుపత్రి లోని అధునాతన ఆపరేషన్ థియేటర్ల నుండి వైద్య నిపుణులు నిర్వహించిన క్లిష్టమైన సర్జరీలను సర్జన్లు లైవ్ ద్వారా వీక్షించారు.

శ్రీచైతన్యలో డిప్యూటీ డీఈవో తనిఖీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఉపవిద్యా శాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విచారించారు. అధిక ఫీజులు, పుస్తకాల అమ్మకాలు , యూనిఫామ్ అమ్మకాలతో జోరుగా వ్యాపారం జరుగుతుందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తనిఖీ చేసి పాఠశాలలో తల్లిదండ్రులను , విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని విచారించారు. అదేవిధంగా పుస్తకాల వ్యాపారం జరగడంతో పుస్తకాలు అమ్మకాలు చేసే గదిని సీజ్ చేసి మెమో జారీ చేశారు. వీటన్నిటి మీద వివరణ ఇవ్వాలని పాఠశాల యజమాన్యాన్ని ఉపవిద్యాశాఖ అధికారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు వసూలు చేయాలని , అధిక ఫీజులు వసూలు చేసినా, పుస్తకాలను అధిక ధరలకు విక్రయించినా చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ట్రూఅప్, సర్‌ఛార్జీ, కస్టమర్ ఛార్జీల పేరుతో దోపిడీ

విద్యుత్ భారాలపై కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి)

వేశారన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించని పక్షంలో మరోసారి బషీరాబాగ్ తరహాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాగంటి గోపాల్ రెడ్డి, సుసీ(సి) పార్టీ జిల్లా నాయకులు హరీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను వైసీపీ ప్రభుత్వం అత్యంత ఉత్సాహంతో వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం రైతు మోటార్లకు మీటర్లను బిగించడానికి ఆదానికి ధారాదత్తం చేశారన్నారు. బిజెపికి అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఇళ్లకూ స్మార్ట్‌మీటర్లు బిగించాలని, ఇది కూడా అదానీ సంస్థకే అప్పజెప్పారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుంచి బయట పడడానికి అత్యుత్సాహంతో స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని వాపోయారు. స్మార్ట్‌మీటర్ల వద్ద భారీ దోపిడీ జరుగుతోందన్నారు. ధర్నా చేస్తున్న ప్రాంతానికి ఎస్‌పిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ విచ్చేయడంతో వినతిపత్రం సమర్పించారు. ఆయన స్పందిస్తూ డిమండ్లకు అతి తొందరలోనే పరిష్కారం చేస్తామని చెప్పారు. నాయకులు విశ్వనాథ్, కె.రాధాక్రిష్ణ, నదియా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, మాధవ్, లక్ష్మి, వేణు, బుజ్జి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ఎన్నికలకు ముందు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు బాలకాశి మండిపడ్డారు. ఎన్నికల హామీలకు వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. విద్యుత్ మీటర్ రీడర్ల సమస్య పరిష్కరించాలని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. రాష్ట్రంలో 4,600మంది మీటర్ రీడర్లు 25ఏళ్లుగా పనిచేస్తుంటే యాజమాన్యం వారి సమస్యలు పరిష్కరించకుండా కక్షసాధింపు చర్యలు చేపట్టిందని విమర్శించారు. మీటర్ రీడర్లకు వచ్చే కమీషన్‌లో సైతం కాంట్రాక్టర్లు కక్కుర్తి పడి వాటాలు అడుగుతున్నారన్నారు. మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌పిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ విఎన్ బాబు, సిజిఎం ధర్మజ్ఞాని, సిజిఎం హెచ్‌ఆర్ డిఎస్ వరకుమార్‌లకు వినతిపత్రాన్ని అందించారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కుమార్, నారాయణ, గుణశేఖర్, చిరంజీవి, రవి, సోము, మురళి, బలరాం ప్రసాద్, చంగల్రాయలు పాల్గొన్నారు.

గూడూరులో..

జగన్ ప్రభుత్వానికి విద్యుత్ షాక్ తప్పదు

చిత్తూరు అర్బన్: అదనపు రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించరాదని, ప్రజలపై భారం తగ్గించాలని శుక్రవారం చిత్తూరు గాంధీ రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ , కాంగ్రెస్, జనసేన ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ రైతులకు

తిరుపతిలో..

పెనుభారంగా మారే షరతులను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 7 వేల కోట్లు అదనపు రుణం మంజూరు చేయాలంటే తాను ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలని షరతులు పెట్టిందన్నారు. ఈ షరతుల వలన ఇప్పటి వరకు ఉచిత, రాయితీ విద్యుత్‌ను పొందుతున్న రైతులు, ఇతర పేదలు విద్యుత్ బిల్లులను ముందుగానే చెల్లించాల్సి ఉంటుందన్నారు. చెల్లించిన ప్రతి సారీ ప్రభుత్వానికి సబ్సిడీ కోసం నివేదించాలన్నారు. ఆ తరువాతనే రాష్ట్ర ప్రభుత్వం వారి అకౌంట్‌లకు నగదు జమ చేస్తుంది. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక కుంగిపోతున్న రైతులు ఈ విద్యుత్ చార్జీలను భరించలేరన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ఆనాటి అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యుత్ పోరాటాన్ని నడిపిందని వామపక్ష పార్టీలు నాయకులు ముగ్గురు ప్రాణలు విడిచారన్నారు. అనేక మందిపై కేసులు పెట్టడం వలన 13 సంవత్సరాలు కోర్టులు చుట్టూ తిరిగారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు భారం ప్రజలపై వేయడం దారుణమని వెంటనే కరెంట్ చార్జీలను వివిధ రకాల పేరుతో పన్నులు వసూలు చేయడాన్ని ఆపాలని, లేదంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి బుద్ధి వచ్చే విధంగా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, చైతన్య, జ్యోతి, లోకయ్య, సిపిఐ నాయకులు చంద్ర, గోపి, రమాదేవి, కాంగ్రెస్, జనసేన నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో

పుత్తూరులో..

పాల్గొన్నారు.

తిరుపతి జిల్లావ్యాప్తంగా నిరసనలు

గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధిలోని నెలక్యాస్ట్ పరిశ్రమ దగ్గర ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిపిఎం శాఖా కార్యదర్శి జోగి శివకుమార్, బివి రమణయ్య, బి.గోపినాధ్, ఎస్.ముత్యాలయ్య, అడపాల ప్రసాద్, సురేష్, టి.వెంకట రామిరెడ్డి, బి.చంద్రయ్య, టి.రాఘవయ్య, బి.అంకయ్య, జి.మణి, సిపిఐ నాయకులు ప్రభాకర్, శశికుమార్, కాలేషా, ఎంబెటి చంద్రయ్య పాల్గొన్నారు.

నాయుడుపేటలో...సిపిఎం నాయకులు ఎస్.ముకుంద ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. రెండు మూడు రూపాయలకు లభించే విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వం 10-20 రూపాయలకు కొనుగోలు చేసి వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, జనార్ధన్, భూపయ్య, దశరథయ్య, నవీన్, నరేంద్ర పాల్గొన్నారు.

కెవిబిపురంలో.. రాజులకండ్రిగ విద్యుత్


రేణిగుంటలో..

సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా జరిగింది. మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు నాయకత్వం వహించారు. ఉచిత విద్యుత్‌ను మంటగలుపుతూ అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ రంగాన్ని ధారాదత్తం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, మురగేషన్, బుజ్జమ్మ, మునెమ్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రేణిగుంటలో.. కరెంట్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. లైన్ ఇన్‌స్పెక్టర్ గోపి, రెహమాన్‌ఖాన్‌లకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు కె.హరినాథ్, తులసిరాజన్, జెవి చలపతి, సుబ్రమణ్యం, భాస్కర్‌నాయుడు, దిలీప్‌బాషా, నరసింహారెడ్డి, శ్యామ్, మహాలక్ష్మమ్మ, పద్మమ్మ, సుజాత, రమణమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో.. సిపిఎం, సిపిఐ నాయకులు రమణయ్య, ధర్మయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎఇ పుణ్యకోటికి వినతిపత్రం సమర్పించారు. నాయకులు బాలగురవయ్య, తిరుపాలు, చంద్రమ్మ, సుక్కలింగం పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో... విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎడికి వినతిపత్రం సమర్పించారు. వామపక్షాల నాయకులు ఆర్.వెంకటేష్, డి.మహేష్, సుబ్రమణ్యంపిళ్లై, రామలింగం, త్యాగరాజు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : సిపిఎం ఆధ్వర్యంలో ఎడి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఎడికి వినతిపత్రం సమర్పించారు. నేతలు బి.పద్మనాభయ్య, సుంకర అల్లెయ్య, చంద్రశేఖర్‌రావు, సిహెచ్ సుధాకర్‌రావు, పి.మనోహరం, రమణయ్య, మునెయ్య, రియాజ్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో... సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య పాల్గొన్నారు. శివకుమార్, సిహెచ్ చిన్న ఓబయ్య, ఐలా భాస్కర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సత్యవేడులో.. మండల కార్యదర్శి ఎం.రమేష్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. నాయకులు తిరుమలరెడ్డి, ఎం.శేఖర్, ఏలుమలై, పొన్నుస్వామి, గోవిందయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... సర్దుబాటు ఛార్జీల పేరిట జగన్ ప్రభుత్వం సామాన్యునికి నెలనెలా కరెంట్ షాక్ ఇవ్వడం మానుకోవాలని వామపక్ష పార్టీలు సూచించాయి. విద్యుత్ సబ్ డివిజనల్‌కార్యాలయం ఎదుట జరిగిన దర్నాలో జిల్లా నాయకులు అంగేరి పుల్లయ్య, జనమాల గురవయ్య, గోపి, మురళి, మస్తాన్, శివకుమార్, శ్రీనివాసులు, మునెమ్మ, సుబ్బరత్నమ్మ, గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్‌కుమార్, కుప్పమ్మ పాల్గొన్నారు. ఎడిఇ సతీష్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు.

పలమనేరు: ప్రజలపై పెనుభారం మోపుతున్న విద్యుత్ ఛార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని శుక్రవారం పలమనేరులోని ట్రాన్స్‌కో డీఈ కార్యాయలం ఎదుట సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం ఓబుల్ రాజు, రైతు సంఘం కార్యదర్శి గుర్రప్ప, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, ఏఐటియుసి టౌన్‌సెక్రెటరీ మంజునాథ్, కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వర్, నాయకులు జయంతి, నరసింహ కెవిపిఎస్ పాకాల సుబ్రహ్మణ్యం, కొలమాసినపల్లి సుబ్రహ్మణ్యం, ఆటో యూనియన్ కార్యదర్శి హైదరవల్లి, బిల్డింగ్ కార్మికులు రాజా,

పలమనేరులో..

సుధాకరయ్య, రత్నమ్మ, లక్ష్మయ్య సంజయ్ పాల్గొన్నారు.

పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా వరుస క్రమంలో విద్యుత్ ఛార్జీలు పెంచడం ఆనవాయితీగా మారిందని, ఛార్జీలు తగ్గించకపోతే రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీకి పతనం తప్పదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్దన్ హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ పట్టణ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎడిఈ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, సహాయ కార్యదర్శి శ్రీరాములు, కష్ణ, మంజు, అయ్యప్ప పాల్గొన్నారు.

ఆశాలు టార్గెట్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-యాదమరి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాలకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిచేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో ఆశ ఏఎన్ఎంల మీటింగ్‌లో వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆశలు ఈ ఆశ యాప్‌ను తప్పకుండా ప్రతి రోజూ లాగిన్ కావాలని, మీకు ఇచ్చిన వర్క్‌ను యాప్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశలు మీకు ఇచ్చిన టార్గెట్స్ అన్ని సకాలంలో చేయాలని జిల్లా అధికారులు ఇచ్చిన టార్గెట్స్ అన్నీ చేయాలని గర్భిణులను సకాలంలో రిజిస్ట్రేషన్ చేయాలని వారికి అన్ని రకాల సేవలను వారికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అనసూయ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కాకవేడులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ పరిధిలోని కాకవేడు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'దళిత ద్రోహి జగన్ రెడ్డి' బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పలమనేరు: గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 27 దళిత పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని వారి అభ్యున్నతికి కషి చేసిన దళిత బాంధవుడు చంద్రన్న అని తెలుగుదేశం పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. దళితుల పట్ల వైసిపి చూపుతున్న వివక్షపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన బుక్‌లెట్లను శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి 33వేల కోట్ల రూపాయలను దారి మళ్లించుకన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి నేడు ఆ దళితులనే విస్మరించడం చాలా దారుణమన్నారు. రాష్ట్రంలో దళితులపై నిరంతరం దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని నేడు వారిపై దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, గిరిబాబు, కుట్టి, మదన్, శ్రీధర్,చిన్ని, రవి, సుధాకర్, మణి, రెడ్డెప్ప, శీను పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని ఆలపల్లి గ్రామంలో, హఠాత్తుగా మంటలు చెలరేగడంతో హుటాహుటిన సంఘటన వద్దకు గ్రామస్తులు చేరుకొని తిలకరించగా రైతు1 శంకర్ రెడ్డి ఐదు లోడ్ల గడ్డివామి. మరియు 2 జనార్దన్ రెడ్డి నాగుల లోడ్ల గడ్డివామి గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు గడ్డివాముకి నిప్పంటించినట్లు గుర్తించారు. సమాచారం స్థానిక రక్షక బదులకు తెలియపరచగా వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే పూర్తిగా కాలి బూడిద కావడంతో జనార్దన్ రెడ్డి శంకర్ రెడ్డి కథనం మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న వాయిస్ ఎంపీపీ నారాయణ స్వామి అక్కడికి చేరుకొని శంకర్ రెడ్డిని జనార్దన్ రెడ్డిని ఓదార్చారు వారు మాట్లాడుతూ ఫైర్ ఇంజన్ ఫోన్ చేయగ స్పందించకపోవడంతో పూర్తిగా గడ్డివాములు దగ్ధం కావడంతో గడ్డివామి కింద ఆవులు గాని మనుషులు గాని ఉండి ఉంటే ఎంత ప్రమాదం జరిగింటుందే మోనని ఊహించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని వారు గ్రామస్తులు కోరుతున్నారు

నాలుగు పంచాయతీల్లో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని బూరగమంద, నడిగడ్డ, చెరుకువారిపల్లి, యర్రాతివారిపల్లి పంచాయతీల్లోని అటవీ ప్రాంతాలలో ఏనుగుల గుంపు సంచారం జరుగుతూ ఉండడంతో ఏనుగుల గుంపు పలు అటవీసమీప గ్రామాలలోకి రావడం పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు కోరుతున్నారు. గురువారం అర్ధరాత్రి ఎర్రాతివారిపల్లె అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో సంచరిస్తూ పలువురి టమోటా, మామిడి పంటలపై దాడులు చేసినట్లు సమాచారం. శుక్రవారం జోగువారిపల్లి, భయ్యారెడ్డిగారిపల్లి, పెడకంటివారిపల్లి ప్రాంతాలలో తిరుగుతూ ఉండడంతో పలువురు యువకులు, రైతులు వాటిని అడవిలోకి తరిమి వేసేందుకు ప్రయత్నాలు చేశారు. చివరికి శుక్రవారం సాయంత్రం నల్లగొండ అటవీ ప్రాంతంలోకి ఏనుగుల గుంపు వెళ్లినట్లు సమాచారం. మొత్తం 16ఏనుగులు గుంపుగా సంచరిస్తూ ఉన్నాయని రాత్రి వేళల్లో రైతులు పొలాల వద్ద కాపలాకు వెళ్లరాదని అనవసరంగా గ్రామాలలో కూడా సంచరించరాదని అధికారులు ప్రజలకు రైతులకు తెలియజేస్తున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం నుండి పీలేరు వెళ్ళు మార్గంలోని కుమార ఒడ్డు చెరువులో పడి తిరుపతికి చెందిన సుధాకర్ (62) మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. స్థానిక ప్రజలు ఉదయం రోడ్డు మార్గాన వెళుతున్న వారు చెరువులో మృతదేహం తేలియాడు తుండటంతో గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించగా ప్యాంటు జేబులో మృతుడి ఆధార్ కార్డు లభ్యమైంది. అతడి పేరు సుధాకర్ అని తిరుపతి సత్యనారాయణపురంలో నివాసం ఉంటాడని గుర్తించారు. మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

హైకోర్టులో తొలి తెలుగు తీర్పుపై హర్షం

ప్రజాశక్తి-పలమనేరు: తెలంగాణా హైకోర్టు తెలుగులో 44 పేజీల తీర్పును వెలువరించడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇలాగే కింది న్యాయస్థానాలన్నింటిలోనూ వాద ప్రతివాదాలు, తీర్పులు అన్నీ తెలుగులో వెలువరించాలన్నారు. ప్రభుత్వాలు కూడా ఉత్తర్వులను తెలుగులోనే వెలువరించాలని, ప్రభుత్వ కార్యకలాపాలన్నీ కూడా తెలుగులో నిర్వహించినప్పుడే తెలుగుభాష మనుగడ సాగిస్తుందన్నారు.

కుక్కల దాడిలో ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-వెదురు కుప్పం: మండలంలోని అయ్యనగారిపల్లి గ్రామంలో శుక్రవారం వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. వీటిని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి తిరుపతి రుయాకు తీసుకెళ్లాల్సిందిగా తెలిపారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని చెబుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, సమయానికి గమనించకుంటే తమ పిల్లల ప్రాణాలు పోయేవని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కుక్క బెడద తగ్గించాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

తేనెటీగ దాడిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలం రెడ్డెపల్లెకు గ్రామంలో తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిరుమలయ్యపల్లి పంచాయితీ రెడ్డెపల్లి గ్రామానికి చెందిన వెంకట ముని నాయుడు తన మామిడితోటలో స్నేహితులతో కలిసి వెళ్లగా తేనె టీగలు దాడి చేశాయి. ఈదాడిలో వెంకటముని నాయుడు మరణించగా, మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఇసుక బకాసురులను అడ్డుకోవడంలో అధికార యంత్రాంగం విఫలం

ప్రజాశక్తి-నగరి: ఇసుక బకాసురులను అడ్డుకోవడంలో నగరి అధికార యంత్రాంగం విఫలమైందని, దళితులకు కేటాయించిన శ్మశానాలను ఇసుకాసురులు వదలడం లేదని సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, పట్టణ కార్యదర్శి వేలన్ భాషలు తెలిపారు. శుక్రవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ఇసుక అక్రమాలను అరికట్టి నీటి కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా నగరి కుశస్థలి నది నందు ఇసుక దోపిడీ తీవ్రంగా జరుగుతున్నది సిపిఐ ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో నగరిలో ఉన్న రెవెన్యూ ఆర్డీవో కార్యాలయానికి స్థానిక పోలీస్ యంత్రాంగానికి డీఎస్పీకి అనేక సందర్భాల్లో ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇచ్చినా కనీసం అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు అని చెప్పారు. అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో నగరి టౌన్ టవర్ క్లాక్ సెంటర్ దగ్గర సుమారు ఒక గంట పాటు రాస్తారోకో చేశారు. ఇప్పటికైనా కుశస్థలి నందు విచ్చలవిడిగా ఇసుక తోడేయడం వలన గ్రౌండ్ లెవెల్‌లో నీటిమట్టం తగ్గి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నది, ఈరోజు దళితుల కేటాయించిన స్మశానాల్లో కూడా ఇసుక తోడేయడం, రైతు పొలాలు దగ్గర ఇసుక తోడడం, ఎన్ని జరుగుతున్నా నగరిలో అధికారులు చోద్యం చూస్తున్నారు, దీని పైన సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసిన కనీసం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య, అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నారా కొంతమంది అధికారపక్షం వారికె పని చేస్తున్నారా..?అనే అనుమానం కలుగుతుందన్నారు. నగరిలో సుమారు 300 ట్రాక్టర్లు ఉన్నాయి, కానీ అది అధికారపక్షానికి సంబంధించిన వైసిపి నాయకులు కొంత మంది మాత్రం నేడు ఇసుక తోలుకోవడం జరుగుతా ఉన్నారు. వారిని నగరిలో ఉన్న అధికారులు పటించుకోరని తెలిపారు.కాని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వారు ట్రాక్టర్లు ఇసుక తోలితే వెంటనే కేసులు పెట్టిస్తున్నారని, అధికారులు ఇప్పటికైనా నగరి లో జరుగు ఇసుక అక్రమాలను అరికట్టాలని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. నగరి ఎమ్మెల్యే రాష్ట్ర క్రీడ సాంస్కృతిక యువజన శాఖ మంత్రి అక్రమాలను అరికట్టి భవిష్యత్తులో నీటి కొరత రాకుండా చూడాలని సీపీఐ పార్టీ కోరుతున్నట్లు తెలిపారు. ఇసుక కార్యక్రమాలను అరికట్టడకపోతే సోమవారం పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో కార్యక్రమం చేస్తామని అధికారులకు తెలియపరిచారు. పోలీస్ యంత్రాంగం,రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికైనా వాస్తవాలను గుర్తించి నగరి ప్రజానీకానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. న్యాయం చేయాలని సిపిఐ కార్యకర్తలు పోరాటం చేస్తే పోలీస్ యంత్రాంగం బలవంతంగా లాగేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి భాషా, సిపిఐ నాయకులు శేఖర్, గోవిందస్వామి, ఏఐటియుసి నాయకులు సరోధన్, రాజేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
E.A.No. 32 of 2022
O.E.P.No. of 2023
O.S.No. 384 of 2019

Between :
B.Sugreeva Naidu ...Petitioner/Decree Holders
And:
V.Balaji Naidu(Died) and others
....Respondents/Judgement Debtors

NOTICE TO RESPONDENTS/ JUDGEMENT DEBTOR 2 & 3

To
JDR-1) V.BALAJI NAIDU(Died)
J.Dr-2) V.SUMATHI, W/o Late V.Balaji Naidu, Hindu aged about 52 years,Employee in TTD, Tiruapti.
J.Dr-3) V.RUPESH,S/o Late V.Balaji Naidu, Hindu aged about 25 years,Pvt.Employee
Both are R/at Thumpayanapalli Village, Sadakuppam Post,Bangarupalem Mandal, Chittoor District

Madam/Sir,Please take notice that in the above Petition UNDER SEC. 50 OF C.P.C for death of JDR-1 V.Balaji Naidu in the above E.P for recognizing the both of you as LRs of deceased JDR-1 and posted to **20-07-2023** for your appearance. If you do not appear on the above date at **10.30 A.M** either in person or through an advocate, the matter will be decided exparte.

Sd/-**A.DEVENDRA NATH**
Advocate for Petitioner/ Decree Holders
Place : Chittoor Date: 29-06-2023

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE:: GUNTUR
MVOP No: 90 /2015

Between:
Vallepu Thirumala & Others ...Petitioners
And
Gaddam Satyavathi & others.
....Respondents

To
R-6:Chilla Kumara Swamy,
S/o.Viswanadham,
Driver of Lorry AP 03 W5665,
Pullamanaidu Village, Kandrika,
Ramachendra Puram Mandal,
Chittoor Dist.

పై నెంబరు O.P లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషను దాఖలు చేయగా సదరు O.P. లో6 వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వార మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:07-07-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:07-07-2023

K.Siva Prasad,
Advocate for Petitioners,
Anjaneyapet, Koritepadu,
Guntur, Cell No. 98481 19447

ఇంటి వద్దకే వైద్య సేవలు

ప్రజాశక్తి-గుడిపాల: ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ రశ్మిత శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు గుడిపాల మండల కేంద్రంలోని చింత గుంటూరు గ్రామంలో ఇంటి వద్దకే వైద్య సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల వారు సుమారు 60 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి ముంగిట వైద్య సేవలు అందించడం జరుగుతుందని గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వము వైద్య రంగానికి పెద్ద పీట వేసిందని వైద్యరంగంలో అనేక మార్పులు రావడం జరిగిందని తెలిపారు. సుమారు 60 మంది రోగులకు బీపీ షుగర్ గర్భవతులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు అందజేశారు. మంచాన పడ్డ రోగులను ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత శాంతి కుమార్ భాస్కర్ ప్రియాంక ఏఎన్ఎం వనజ ఆశా వర్కర్ కోకిల సుజాత డేటా ఆపరేటర్ ప్రవీణ్ మొదలైన వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లెపల్లె పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ క్లినిక్ లను సివిల్ సప్లైయ్స్ శాఖ ఎండీ వీరపాండ్యన్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో ప్రజలకు, రైతులకు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి అధికారుల దగ్గర వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో రేణుక ఎంపీడీవో శ్రీదేవి తాసిల్దార్ ఇన్బనాథన్, నెల్లెపల్లె సర్పంచ్ రవీంద్రారెడ్డి, ఏవో వందన, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రాజారెడ్డి దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి సబ్ స్టేషన్లో లైన్మెన్గా పనిచేస్తున్న బి రాజారెడ్డి శుక్రవారం పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పూలమాలవేసి బంగారు ఉంగరం బహూకరించారు. అనంతరం ఏఈ హేమచంద్రుడు మాట్లాడుతూ రాజారెడ్డి 2002వ సంవత్సరం ఆగస్టు 1వ తేదీన విద్యుత్ శాఖలో జేఎల్ఎంగా విధుల్లోకి వచ్చి అప్పటి నుండి 19 సం. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే అందరి మన్ననలు పొంది ప్రజలకు మరియు తోటి సిబ్బందికి ఎన్నో సేవలు అందించిన రాజారెడ్డి శుక్రవారం పదవీ విరమణ చేసుకుంటున్న శుభ సందర్భంలో ఇకనైనా ప్రశాంత జీవితం గడుపుతూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవితాన్ని గడపాలని మనసారా దేవుని కోరుకుంటానని సభా మూలంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డీఈ, ఏడీ, ఏఈ హేమచంద్రుడు, గంగవరం, వి.కోట మండలాల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం

ప్రజాశక్తి-నగరి: జగనన్న కాలనీల్లో చేపడుతున్న ఇళ్లనిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. శుక్రవారం నగరి మున్సిపల్ కార్యాలయంలో ఆయన సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి సమావేశపు అజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అజెండాలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. దీనిపై విప్ దయానిధి మాట్లాడుతూ అజెండా అంశంలో ఎలాంటి అభ్యంతరాలు లేవని జగనన్న కాలనీకి సమీపం నిర్వాహణలో ఉన్న టైర్ బర్నింగ్ ఫ్యాక్టరీని అక్కడి నుంచి తొలగించాలన్నారు. దాని కారణంగా కాలుష్యం ఎక్కువగా ఉందన్నారు. దీనిపై టీపీవో నీరజాక్షి సమాధానమిస్తూ వారికి అనుమతులు ఉన్నాయన్నారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ నివాసాలు లేని సమయంలో ఏవైనా అనుమతులు ఉండవచ్చని ప్రస్తుతం నివాసాలు ఏర్పడ్డాక అక్కడ ఉండకూడదని వారికి నోటీసులు జారీచేయండన్నారు. మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మించుకునే వారికి అండగా నిలబడి నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. కాలనీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉంది కనుక పనులు వేగవంతంగా పూర్తిచేయించాలన్నారు. అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష మహత్తరమైన కార్యక్రమమని వార్డులో ఉండే నివాసితులకు పథకాలు అందడంలో సమస్యలున్నా, సర్టిఫికేట్లు అందడంలో సమస్యలున్నా, వారికి అవసరాలు ఉండి సచివాలయానికి వెళ్లి సంప్రదించడం తెలియక ఉన్నా వారిని గుర్తించి వారి సమస్యలు పరిష్కరించేందుకు వచ్చిన అవకాశమని ప్రతి కౌన్సిలరు దీనిని ఉపయోగించుకొని పలువురికి సాయపడాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్లు వెంకటరత్నం, బాలన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డీఈ నరేష్, మేనేజర్ శేఖర్, టీపీవో నీరజాక్షి, మెప్మా అధికారి సునీత, హౌసింగ్ ఏఈ భాస్కర్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అంటే తిను..దోచుకో..పంచుకో

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: టీడీపీ అంటే తిను... దోచుకో...పంచుకో అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యంగంగా అన్నారు. శుక్రవారం గంగాధర నెల్లూరు మండల పరిధిలోని అగరమంగళం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సర్పంచ్ సరోజ, జడ్పిటిసి లక్ష్మీ ప్రియ దామోదర్, ఎంపీటీసీ ఇందిర, వైసీపీ నేత కేశవులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివద్ధి కోసం స్కూళ్లలో ప్రభుత్వం నాడు నేడు పథకం, అమ్మఒడి కార్యక్రమాన్ని చేపట్టడంతో సీఎంజగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో విద్యతో ప్రపంచంలో దేనినైనా సాధించవచ్చు అని దీంతోనే ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నదని చెప్పారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు ఆస్తులు కంటే విద్యకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వారి అభివద్ధికి దోహదం పడుతుందన్నారు. నవరత్నాలు పథకం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అగరమంగళం పంచాయతీలో ఇటీవల నిర్వహించిన రీసర్వేలో తమ భూములు పూర్తిగా తప్పులు తడకగా రీసర్వే జరిగిందని, మళ్ళీ రీ సర్వే నిర్వహించి రైతులకు ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎంను పలువురు కోరారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. అంతకు ముందు అగరమంగళం సచివాలయం, రైతుబజార్ కేంద్ర భవనాలను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, తాసిల్దార్ ఇన్బనాథన్, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, నేతలు గోవింద్ శెట్టి, దాముశెట్టి, గుణశేఖర్ రెడ్డి ,వెంకటరెడ్డి, ఏకాంబరం, వెంకటేష్, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రభుత్వం జగనన్న గురు ముద్ద పథకంలో విద్యార్థులకు వేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా అందించాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం తిరుమలరాజుపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు, చేస్తున్న నిర్వహణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెనూ ప్రకారం భోజనం చేయాలని సూచించారు, రాగి జావా తప్పకుండా విద్యార్థులకు అందించాలని హెచ్చరించారు, ముఖ్యంగా తాజా కూరగాయలు వాడాలని తెలిపారు, విద్యార్థులకు చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చేశారు.

నాగేంద్రబాబు ఆత్మహత్యకు కారణమైన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తూర్పుగోదావరి జిల్లా వేమగిరికి చెందిన నాగేంద్రబాబుయాదవ్ ఆత్మహత్యకు కారణమైన వైసీపీ నేత రామచంద్రరావును వెంటనే అరెస్టు చేయాలని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన నాలుగేళ్ల పాలనలో బడుగు, బలహీన వర్గాల పై దాడులు ,హత్యలు పెరిగి పోయిందన్నారు. గ్రామంలో రౌడీయిజం చేసే రామచంద్రరావు వేధింపులకు తాళలేక నాగేంద్రబాబు యాదవ్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పేర్కొంటున్నారని,వెంటనే రామచంద్రరావును అరెస్ట్ చేసి నాగేంద్రబాబు యాదవ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని శ్రీధర్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేటి నుంచి 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జులై ఒకటో తేదీ నుండి మండలంలో కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల అధికారులు పాల్గొనాలని జయప్రదం చేయాలి అన్నారు. ఉదయం 10.30 గంటలకు బంగారుపాళ్యం సచివాలయం-1 సర్పంచ్ ఉమాదేవి అధ్యక్షతన ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఉచితముగా ధ్రువపత్రములు మంజూరు చేసి ప్రజాప్రతినిధులు ద్వారా పంపిణీ చేయబడును తెలిపారు.

జానపద వృత్తి కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణం లోని పిజెసి కళ్యాణమండపంలో భువనేశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం జిల్లా జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా గురువులు లీడర్లతో సమావేశం జరిగింది. ఈసమావేశానికి జిల్లాలోని 13 మండలాల నుంచి 67 మంది భజన బందాల లీడర్లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాలైన మన జానపద కళలను ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమని అన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులను ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు సాంస్కృతిక శాఖ ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత కనీసం కళాకారులు గుర్తించే పనిలేకుండా సాంస్కృతిక శాఖ ఉడిపోయిందని వాపోయారు. జిల్లాలోని కళాకారులందర్నీ గుర్తించి సాంస్కృతిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ జులై నెల 17వ తేదీ సోమవారం చిత్తూరు జిల్లాలోని కళాకారులందరూ తమ కళాకారాూపాల ప్రదర్శనతో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం చిత్తూరు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ సలహాదారులుగా భువనేశ్వరమ్మ, అధ్యక్షులుగా కెఎస్.రామచంద్రన్, ప్రధాన కార్యదర్శిగా బి.రవికుమార్, ఉపాధ్యక్షులుగా పూల రామకష్ణారెడ్డి పుంగనూరు, జిల్లా సహాయ కార్యదర్శిగా పి.సురేంద్ర తవణంపల్లి మండలం, కమిటీ సభ్యులుగా ఐరాల మండలం సునీతమ్మ, విజయమ్మ, బంగారుపాలెం మండలం సుందరాజు, వరలక్ష్మి పెద్దపంజాణి మండలం కుమారస్వామి, బైరెడ్డిపల్లి మండలం సావిత్రమ్మ, పలమనేరు మండలం సి.సామరాజ్, యాదమరి మండలం వరదరాజులు, గంగవరం మండలం బి.సుబ్రహ్మణ్యం, బి.వెంకటలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

డాబాల్లో సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: డాబాల్లో సమయపాలన పాటించాలని సిఐ నాగరాజు రావ్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్లో దాబా యాజమాన్యంతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐ నాగరాజు రావు మాట్లాడుతూ దాబాల్లో మద్యం విక్రయించడం, సేవించడం వంటివి చేయకూడదని, రాత్రి పది తర్వాత మూసి ఉంచాలని, అధిక ధరలు విక్రయించరాదని ధరల పట్టిక బోర్డులు దాబాల ముందర ప్రదర్శించాలని ఏ ఇతర కార్యకలాపాలు జరపరాదన్నారు. అట్లా జరిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దాబా యాజమాన్యం పోలీసులు పాల్గొన్నారు.

పద్మ సరస్సు లేఅవుట్ పరిశీలన

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయతీ జగనన్న కాలనీ పద్మ సరస్సు లేఅవుట్‌ను శుక్రవారం చిత్తూరు జిల్లా స్పెషల్‌ఆఫీసర్ జి.వీరపాండియన్ పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జులై 30వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, గృహప్రవేశాలు ఉంటాయని తెలిపారు. కాలనీలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ ధనంజయ వర్మాను ఆదేశించారు. మేజర్ పంచాయతీ పద్మశాసులు లబ్ధిదారులు అందరు చక్కగా నిర్మించుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి.పద్మనాభం, డిఎల్‌పిఓ రవికుమార్, ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, కోఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ రవికుమార్ వర్మ, ఎంపీడీవో మోహన్‌మురళి, హౌసింగ్ ఏఈ యోగేంద్ర నాయుడు, పంచాయతీ ఈవో పాల్గొన్నారు.

'విజయ' ఆస్తుల ధ్వంసం దుర్మార్గం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విజయ డెయిరీని తాము అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభిస్తామని ఇచ్చిన మాటలను జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే గుజరాత్ సంస్థ అయిన అమూల్‌కు అప్పగించడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు తీవ్రంగా విమర్శించారు. జులై 4వ తేదీన ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా విజయ డెయిరీ నడిపించడంలో కీలకపాత్ర పోషించిన వీరరాఘవ నాయుడు విగ్రహాన్ని తొలగించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఆనాడు పాడి రైతులు పాల డబ్బులో పది పైసలు చొప్పున వాటాలు వేసుకుని నిర్మించిన విగ్రహాన్ని తీసి పక్కన పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాధనాన్ని లూటీ చేయడమే కాకుండా ప్రతిదీ ధ్వంసం చేసుకుంటూ పోతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్పందించి వీరరాఘవ నాయుడు విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేసే విధంగా ఆదేశిస్తే అందరని మన్ననలు పొందుతారని లేనిపక్షంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వానికి రైతులే బుద్ధిచెప్తారని హెచ్చరించారు.

అలరించిన అర్జున తపస్సు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీ శ్రావనీ సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం అర్జునుని తప్పస్సు భక్తులను ఎంతగానో అలరించింది. ఈసందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు గాజుల రండిగ గ్రామస్తుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అర్జునుని తపస్సు అందరిని ఆకట్టుకొంది. అర్జునుని చేపదారుడు మెట్టుమెట్టుకు పద్యాలు పాడుతూ తనతో తీసకెళ్ళిన నిమ్మకాయలు, విభూతి, పుష్పాలను భక్తులపైకి విసురుతూ తపస్సుమాను అధిరోహించారు.

పౌరహక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -బాలాయపల్లి : రాజ్యాంగంతోపాటు పౌరహక్కులపై అవగాహన ఉండాలని తహశీల్దారు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాల్‌పురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టలపై ప్రతి ఒక్కరకి అవగాహన కలిగి ఉండాలన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

● ఇంటింటా సర్వేలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాగం ● అక్కడికక్కడే సర్టిఫికెట్ల జారీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎన్నికల సమయం దగ్గరపడు తోంది. ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలి. జనక్షేత్రంలోకి వెళ్లితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, స్థానిక సమస్యలతో కడిగిపారేస్తారు. నవరత్నాలతో ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలిగిందని ఊదరగొడుతున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో జనం నుంచి అర్హత ఉన్న ఏ పథకం అందలేదని వ్యతిరేకత వస్తుందనే భయం పట్టుకుంది. ఓట్లు వేయండంటే ప్రభుత్వ పథకాలు అందలేని నిలదీసే అవకాశం ఉండటంతో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్ళేందుకు ఇదే తరుణంగా జగ నన్న సురక్ష పేరుతో ప్రభుత్వం కొత్త పథకానికి రూప కల్పన చేసింది. జులై 1వ తేదీన అంటే శనివారం నుండీ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభం కానుంది. నియో జకవర్గంలో గెలుపు అవకాశాలున్న గెలుపు గుర్రాలకు మాత్రమే ఎంఎల్‌ఏ టికెట్ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వ యంగా ప్రకటించడంతో సిట్టింగ్ ఎంఎల్‌ఏలు, రాబోయే ఎన్నికల్లో ఎంఎల్‌ఏ టికెట్ ఆశిస్తున్న వారు జనన్న సురక్ష పేరుతో జనంలో పట్టుసాధించేందుకు ఇదే అవకాశంగా ఎన్నికల ముందు చివరి ప్రయత్నంగా జనాల్లోకి వెళ్ళేతున్నారు. పూర్తిగా ప్రభుత్వ పథకమెనా జిల్లాస్థాయి అధికారులతో పాటు, వివిధశాఖల అధికారులు, వాలంటీర్లు ఇంటింటా సర్వే చేస్తూ అనర్హులుగా ప్రభుత్వ పథకాలను పొందని అర్హులను అర్హులుగా ప్రకటిస్తుండటంతో వీరివెంట ఉంటే తామే ఇప్పించామనే పేరు వస్తుందని అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. గత పది రోజులుగా జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అధికార పార్టీ నియోజకవర్గాల ఇంఛార్జీలు సమావేశాలు నిర్వహించి నియోజకవర్గ పరిధిలోని కిందిస్థాయి నాయకత్వాన్ని సన్నద్ధం చేశాయి.

మరో వైపు ఈ నెల 4వ తేదీ రాష్ట్ర సీఎం చిత్తూరుకు రానున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో తమకున్న పట్టును తెలియజేసేలా చిత్తూరు సమీప నియోజకవర్గాల నుంచి జనసమీకరణకు ప్లాన్ చేసుకుంటున్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోనే 250 నుంచి 300 బస్సులను జగన్ సభ జనసమీకరణకు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 4వ తేదీ జగనన్న సురక్షలను అధికార పార్టీ నేతలు నియోజకవర్గాల్లో తమకున్న పట్టును నిరూపించుకునేందుకు ఇదో అవకాశంగా భావిస్తున్నారు.

నియోజకవర్గం వారీగా ప్రత్యేక అధికారులు

పలమనేరు నుంచి గోవర్ధన్ రెడ్డి, డిడి గ్రౌండ్ వాటర్, నగరి నుంచి మురళీకష్ణా, జిల్లా వ్యవసాయాధికారి, పుంగనూరు నుంచి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి, జీడీ నెల్లూరు నుంచి సుబ్రహ్మణ్యం, ఈడీ బిసి కార్పొరేషన్, కుప్పం నుంచి చిన్నారెడ్డి మైనారిటీ సంక్షేమ అధికారి, పూతలపట్టు నుంచి నరసింహులు, ఈడీఎస్‌సి కార్పొరేషన్, చిత్తూరు నుంచి రవికుమార్ రెడ్డి, డిడి ఫిషరీస్.

నేటి నుంచి గృహ సందర్శన

వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల టీమ్ నేటి నుండీ ఈనెల 30 తేదీ వరకు ప్రతి ఇంటినీ సందర్శిస్తారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే గుర్తించి సమస్య పరిష్కారానికి కావలసిన పత్రాలను సేకరిస్తారు. ఎవరికైనా కుల,ఆదాయ, జనన మొదలైన 11 రకాల సర్టిఫికెట్లు జారీ చేయనున్నారు.

క్యాంపుల నిర్వహణ

మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈవోపీఆర్డీ ఒక టీమ్‌గా, ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒకరోజు పూర్తిగా గడిపేలా, జులై 1వ తేదీ నుండి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వీసు ఫీజు లేకుండానే సర్టిఫికెట్లను అందిస్తారు.

సర్వీస్ ఫీజు లేకుండా సర్టిఫికెట్ల జారీ

జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వి వాహ ధవీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్ కు ఫోన్‌నెంబర్ అనుసంధానం, సిసిఆర్ సికార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వం టి 11రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా అందించనున్న జగనన్న ప్రభుత్వం.

నెలరోజుల పాటు కార్యక్రమాలు

జులై 1నుంచి నెల రోజుల పాటు జిల్లాలో ఈకార్యక్రమం జరుగుతుంది. 504 గ్రామసచివాలయాలు, 108 వార్డు సచివాలయాల పరిధిలో జిల్లా వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ వుంటుంది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొంటారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారుల ద్వారా పర్యవేక్షిస్తారు. అలాగే అన్ని క్యాంపులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం పురోగతిపై కలెక్టర రోజువారీ సమీక్ష చేశారు. అలాగే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు పురోగతిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తారు.

1902 హెల్ప్‌డెస్క్

వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సమస్యల పరిష్కారం కొరకు ఇండ్లను సందర్శించినప్పుడు సబంధిత వ్యక్తులు ఇంటి వద్ద లేకపోయినప్పటికీ వారికి క్యాంపు జరిగే రోజు నేరుగా క్యాంపు వద్దకు వెళ్లితే వాలంటీర్లతో కూడిన ఈ టీమ్‌కు 1902 హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తారు. ఏ గ్రామంలో.. సచివాలయ పరిధిలో ఏరోజు ఈ కార్యక్రమం జరుగుతుందో టోల్ నంబర్ 1902 కి కాల్ చేసి తెలుసుకోవచ్చు.

తోతాపూరి కేజీ రూ.12గా నిర్ణయం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో మామిడి రైతులకు మేలు చేసే రీతిలో తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు ధర దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోందని, ఒక కేజీకి రూ.12లుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడికి గిట్టుబాటు ధరపై సంబందిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ మామిడి సీజన్‌లో జిల్లాలోని మామిడి ప్రాసెసింగ్ యూనిట్లకు ఇప్పటి వరకు మన జిల్లాతో పాటు సరిహద్దులోని రాష్ట్రాలు, జిల్లాల నుండి మామిడి పంటను దిగుమతి చేసుకోవడం జరిగేదని, వీటి ధర తక్కువగా, నాణ్యత కాస్త మెరుగ్గా ఉన్న కారణంగా గతంలో రెండు మార్లు తోతాపురి మామిడి పంటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధరలు స్థిరంగా కొనసాగించడం వీలుపడలేదని తెలిపారు. ప్రస్తుతం మన జిల్లా సరిహద్దులో ఉన్న ప్రాంతాలలో మామిడి పంట కోత పూర్తి అయినదని, జిల్లాలో పంట దిగుబడి పూర్తి నాణ్యతతో ఉన్నందున, మామిడి రైతులు, ఫ్యాక్టరీ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు కాక, కేవలం ఒక కేజీ తోతాపురి మామిడి గిట్టుబాటు ధర రూ.12లుగా ప్రభుత్వ, జిల్లా యంత్రాంగం నిర్ణయించడం జరిగిందన్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను విడుదల చేశారు. జులై 1వ తేదీ నుంచి ఈధరలు అమలులో ఉంటాయని, క్షేత్రస్థాయిలో అధికారులను నియమించి ధరల అమలును పరిశీలించడం జరుగుతుందన్నారు. ఉల్లంఘించిన వారి ఫ్యాక్టరీ, మండీలను, ర్యాంపులను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా తాగునీటి ట్యాంకు

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని సొసైటీ (వాలయనంద పురం) ప్రాంతంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ఏ క్షణంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉంది. రాణిపేట, సొసైటీ, నెహ్రూనగర్, మఠం వీధి, వాలయనందపురం ప్రాంతాలకు మంచి నీటి సరఫరా అందించే ఈ వాటర్ ట్యాంక్ నిర్వహణ లోపంతో పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. ట్యాంక్ శుభ్రం చేసేందుకు వీలు లేకుండా ట్యాంక్ పైకి వెళ్లే మెట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ట్యాంక్‌ను శుభ్రపరిచి ఏళు గడుస్తుండటంతో ట్యాంక్ నీటిని వాడుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడు తున్నారు. నీటిని వినియోగించకపోవడంతో ట్యాంక్‌లో నీటి నిల్వలు పేరు కుపోయి ఏ సమయంలో అయినా కూలే స్థితిలో ఉంది. ఈ ప్రాం తంలోనే పాఠశాలలు, నివాసాలు ఉండ టంతో స్థానికులు భయాం దోళన లో జీవనం సాగిస్తున్నారు. మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించి పాత ట్యాంక్ ను పరిశీ లించి దాని స్థానంలో నూతన ట్యాంక్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మండల జెసిఎస్ ఇన్‌ఛార్జిగా 'పురందరు'



ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం మండలం జెసిఎస్ ఇన్‌ఛార్జిగా ఆలత్తూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పాలూరు పురందర్‌ను నియమిస్తూ వైఎస్సార్‌సీపీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియమికం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పురందర్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియమకానికి సహకరించిన రాష్ట్ర మహిళా నాయకురాలు కపాల లక్ష్మికి, ఎంపీపీ లతబాలాజీకి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజుకు, సర్పంచ్ ధనంజయ వర్మకు కతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివద్ధికి ఎల్లవేళలా కషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో పురందరును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు శేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, నాయకులు చందురాజు, ధర్మయ్య, ధనంజయలు పాల్గొన్నారు.

అమరరాజాకు అవార్డు

ప్రజాశక్తి-రేణిగుంట: ఉద్యోగులందరికీ సానుకూలమైన పని వాతావరణాన్ని అందించడంలో సంస్థ శ్రేష్టతను 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' గుర్తించింది. ఇందుకు గాను 2023 వ సంవత్సరానికి భారతదేశంలో ఉత్తమ కంపెనీలలో 78వ స్థానంలో రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలోని అమర రాజా పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీ నిలిచింది. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్స్ ఛైర్మన్ జయదేవ్ గల్లా మాట్లాడుతూ "తమ విజయానికి తమ ఉద్యోగులే చోదక శక్తి' అన్నారు. ముంబై లో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో ఈ అవార్డును ప్రెసిడెంట్ గ్రూప్ హెచ్ఆర్ జైకష్ణ , ఎఆర్పిఎస్ఎల్ బిజినెస్ హెడ్ ద్వారకానాథ్ బి, బిజినెస్ హెచ్ఆర్ హెడ్ హరి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అండ్ సేల్స్ హెడ్ ఎంవి నిరంజన్, మ్యానుఫ్యాక్చరింగ్ ఆపరేషన్స్ హెడ్ పిబి నాగ రాజ్, ఎవిపి-హెచ్ఆర్ శేఖర్ జెగనాథన్ సీనియర్ మేనేజర్, ఓడి అండ్ ఎల్ అండ్ డి రాజేశ్వర్ అందుకున్నారు. వీరిని అమర్ రాజా గ్రూప్స్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులు అభినందించారు.

సిమెంట్ బల్లల అందజేత

ప్రజాశక్తి-కోట: కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని శ్మశాన వాటికలో గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా సుమారు 20 వేలు విలువచేసే నాలుగు సిమెంట్ బెంచీలను అందించారు. ఈ మేరకు రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి,పెనుబోలు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, శానంపూడి గోపాల్ రెడ్డి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన పెనుబోలు .రమణారెడ్డి, కౌసల్యమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు పెనుబోలు రామకష్ణ రెడ్డి దాతత్వంగా ఈ బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్య దర్శి శివకుమార్, ప్రజేంద్ర రెడ్డి, సిద్దారెడ్డి, రామకష్ణారెడ్డి, కందల రాధా కష్ణా రెడ్డి,పెనుబోలు వెంకట రమణారెడ్డి, గూ డూరు రవీంద్రరెడ్డి, తన్నమాల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లేనని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విభాగాల విద్యార్థులు తిరుపతి రుయా హాస్పిటల్ లోని బ్లెడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి.శ్రీనివాసులురెడ్డి, రుయా వైద్యులు డా.జ్యోత్స్న ప్రారంభించారు. 36 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డా.రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వర్లు, సిబ్బంది, ఎన్సీసీ అధికారులు శ్రీనివాసులు, రఘురాం, కళాశాల అధ్యాపకులు,నరసింహులు, కోటీశ్వరయ్య, ప్రస్నకుమార్, రాము, సాయి వెంకటేష్ పాల్గొన్నారు.

అవినీతికి చిరునామా.. వైసీపీ ప్రభుత్వం

ప్రజాశక్తి -గూడూరు : అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండే వైసీపీ నాయకులు లోకేష్ దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటని గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు దుయ్యబట్టారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ అక్రమాలకు, అవినీతికి ముందుండే వైసీపీ నాయకులు లోకేష్ బాబు గురించి మాట్లాడేది ఏంటన్నారు. ఒకప్పుడు గూడూరు మండలంలో కాంద్ర గ్రామంలో బోరు తిప్ప ఉండేదని.. నేడు అది గ్రావెల్ మాఫియా దెబ్బకి కనుమరుగైందన్నారు. స్థానికంగా ఉండే ఎస్సీ, ఎస్టీలు ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఇచ్చిన అనుమతులకు మించి మట్టిని తవ్వి కోట్లు సంపాదించుకున్నది మీరని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇజ్రాయిల్, కోటేశ్వరరావు, కొండూరు వెంకటేశ్వరరాజు, రహీం, నటశేఖర్, నరసింహులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రామారావుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వెంకటగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం గూడూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట వెంకటగిరి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపాలిటీలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామారావు గత పది సంవత్సరాలు నుండి రాజకీయ పలుకబడితో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దళిత కార్మికుల్ని కులం పేరుతో తిడుతూ అవమాన పరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వెంకటగిరి మున్సిపాలిటీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వి.చెంగయ్య, అధ్యక్షులు టి. సుబ్బయ్య, కార్యదర్శి ఎస్.ప్రసాద్, పి. మణి, వి.పెంచలయ్య, ఎస్ మోహన్, పి సుబ్రహ్మణ్యం, ఏ .ప్రసాద్, లక్ష్మమ్మ, పి.హరిబాబు, జోగి శివకుమార్, బి. గోపీనాథ్, బి.వి.రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఐ డైరెక్టర్‌గా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు

- బాధ్యతల స్వీకరణ, పలువురి అభినందన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధనా సంస్థ (ఓఆర్ఐ) సంచాలకులుగా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఓఆర్ఐ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఆచార్య టి.సురేంద్ర రెడ్డి పదవీ విరమణ పొందారు. దీంతో, ఈ స్థానంలో ఆచార్య పీసీ వెంకటేశ్వర్లను నియమిస్తూ యూనివర్సిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ నియామక ఉత్త ర్వులు అందజేసి అభినందించారు. ఈ క్రమంలో ఓఆర్ఐ డైరెక్టర్‌గా ఆచార్య పీసీ వేంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరిం చారు. కాగా, పీసీ వెంకటేశ్వర్లు ఎస్వీయూలోనే పిజీ, పీహెచ్.డీ పూర్తి చేశారు. 2007లో ఓఆర్ఐ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. వీరి పర్యవేక్షణలో 12 పీహెచ్.డీలు, 5 ఎం.ఫిల్ డిగ్రీలు పూర్తయ్యాయి. ఒక పరిశోధనా ప్రాజెక్టును కూడా పూర్తి చేశారు. వీరు రాసిన 80 పరిశోధన వ్యాసాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. 2014లో యూనివర్సిటీ నుంచీ ది బెస్ట్ రీసెర్చర్ అవార్డును పొందారు. దీంతో పాటు మూడు పురస్కారాలు స్వీకరించారు. ఓఆర్ఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పీసీ వెంకటేశ్వర్లను పలువురు అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ప్రధానోపాధ్యాయులు నరసింహులు సేవలే అభినందనీయం



ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : ప్రధానోపాధ్యాయులు నరసింహులు. సేవలే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జి బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పుత్తూరు రూరల్ మండలం వేపగుంట ప్రాథమిక ఉన్నత పాఠశాల. ప్రధానోపాధ్యాయులు నరసింహులు బదిలీ కావడంతో పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో. తల్లిదండ్రులు కమిటీ సభ్యులు గ్రామస్తులు. మాజీ సర్పంచ్ బాలాజీ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు పూలమాలవేసి. శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ బుజ్జి బాబు మాట్లాడుతూ. ప్రధానోపాధ్యాయులు నరసింహులు విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించారని. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు. ఆయన చేసే సేవల్లాగానే ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు నడుచుకోవాలని అందరితో ఐకమత్యంతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో. విద్యార్థుల తల్లిదండ్రులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

పాఠశాల స్థలం ఆక్రమణపై పరిశీలన

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన మల్లికార్జున్‌నాయుడు ఆక్రమించారని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటనా స్థలాన్ని తహశీల్దారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇక ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ ఉంటే వారిపై రెవెన్యూ చట్టంతోపాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-నాయుడుపేట: భూమిని కాపాడు కోవాలంటే పచ్చదనం పెంపొందించాలని.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి మొక్కలు నాటాలని ఎల్ ఏ సాగరం పాఠశాల ఉపాధ్యాయులు సూచించారు. శుక్రవారం ఉదయం ఎల్ ఏ సాగరం స్కూల్లో చేపట్టిన 'నా భూమి నా చెట్టు' కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సుబ్రహ్మణ్యం, గురవయ్య, ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు శేఖర్ పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: తానిగల్లు గిరిజన కాలనీలో శుక్రవారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం జరిగింది. తహశీల్దారు హనుమంత నాయక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు శివయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ మంజునాథరెడ్డి, ఆర్ఐ వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళాశాలల్లో మౌలిక వసతులపై చర్చ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల మౌలిక సదుపాయాల ఆధునీకరణకు పరిశ్రమ భాగస్వామ్యంపై శ్రీసిటీ పరిశ్రమల సీనియర్ హెచ్ఆర్ మేనేజర్‌లతో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్‌ల నోడల్ అధికారుల శుక్రవారం శ్రీసిటీలో చర్చించారు. సత్యవేడు, పిల్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, తిరుపతి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాళ్లు, తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఉపాధి శాఖ అధికారి, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

:వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి, నాయుడుపేట:- రాష్ట్ర ప్రభుత్వం జులై ఒకటి నుంచి 31వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారంమండలంలోని మేనకూరు సచివాలయంలో జరిగిన వాలంటీర్లకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హత ప్రామాణికంగా పేదవారికి సంక్షేమ పథకాలు అందించడం కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు చేస్తున్న కషి అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం 175 సీట్లు గెలుపొందడంలో వాలంటీర్లు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకు పాలను తీసుకువచ్చి, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడం కోసం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. నెలరోజుల పాటు జరగనున్న జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలియజేశారు. వాలంటీర్లు గృహసారథులు సమన్వయంగా ప్రతిగడపకు వెళ్లి జగనన్న సురక్ష ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. వారికి కావలసిన సర్టిఫికెట్ల వివరాలను తెలుసుకొని ఈనెల 27వ తేదీన మేనకూరు సచివాలయంలో జరుగుచున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేయాలన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అభివద్ధిని అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. వాలంటీర్లను ప్రభుత్వంలో సముచితస్థానం ఉంటుందని అన్నారు. మేనకూరు పంచాయతీలో పార్టీలు కచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ స్మతి వనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. వైయస్సార్ స్మతి వనం నిర్మాణానికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మేనకూరు ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. పార్టీ అంటే తల్లిగా భావించే తాను ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టనని తెలిపారు. వైసిపిని బలోపేతం చేయడంలో భాగంగా మేనకూరు పంచాయతీలో నూరు శాతం అభివద్ధి పనులు చేశామని తెలిపారు. పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైసిపికి శ్రీరామరక్ష అని అన్నారు. వాలంటీర్లు గృహసారథులు సమన్వయంగా పనిచేసే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయుడుపేట మండల జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండలం జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సర్పంచ్ సురేష్, ఎంఎల్ఓ మహమ్మద్, కార్యదర్శి ఎం గోపాల్, పలువురు వాలంటీర్లు, గహసారథులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టి.కె.పురం ఎస్టీకాలనీలోని ఓ పూరిల్లు దగ్ధమైంది. మాతమ్మ, సురేష్ దంపతులకు చెందిన ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగల నుంచి నిప్పురవ్వలు ఎగిసి పడటంతో మంటలు వ్యాప్తి చెందాయి. మంటలు అధికమైయ కాలిపోవడంతో స్థానికుల సాయంతో మంటలను ఆర్పారు. మాతమ్మ గురువారం డ్వాక్రా సంఘంలో తీసుకున్న రూ. 1.90 లక్షలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు వాపోయారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మాజీ సీపీఎం కార్మిక నాయకుడు గోపాల్‌రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి కార్మిక నాయకులు, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి హరి, వైస్ ఛైర్మన్లు శంకర్, జయప్రకాష్, మాహీన్, వైసీపీ నాయకులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లల ఏర్పాటు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు పరిధిలోని చవటపాలెంలోని అల్లారెడ్డి శ్యామ సుందర్‌రెడ్డి రోటరీ మోక్షధామం శ్మశాన వాటి కలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం రెండు సిమెంట్ బల్లలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండి ధనుంజయరెడ్డి మాట్లాడుతూ మయూరి శ్యామ్ యాదవ్ తల్లి బండి వనమ్మ తండ్రి క్రిష్ణయ్య జ్ఞాపకార్థం ఒక సిమెంట్ బల్లను ఇవ్వగా మరొక సిమెంట్ బల్లను బండి సంపూర్ణమ్మ తండ్రి బండి క్రిష్ణారెడ్డి జ్ఞాపకార్థం అందించారన్నారు. అనంతరం మయూరి శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ శ్రీకష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు విజయభాస్కర్ రెడ్డి దశరధరామిరెడ్డి, మునిగిరీష్ కిరణ్ చక్రవర్తి రాఘవరెడ్డి, శివకుమార్,న శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన శ్రీనివాసులునాయుడు

ప్రజాశక్తి-చిల్లకూరు: యువగళం పాదయాత్ర సందర్భంగా రామానాయుడు ట్రస్టు వ్యవ స్థాపకులు రాజనేని శ్రీనివాసులునాయుడు శుక్రవారం మర్యాద పూర్వకంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శుక్రవారం కలిశారు. రామానాయుడు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి-పిచ్చాటూరు: పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండు చేస్తూ శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఎదుట ఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐటియూసీ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజు మాట్లాడుతూ పిచ్చాటూరు మండలంలో 60 మంది కార్మికులకు 15 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంద న్నారు. వెంటనే జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిశేఖర్, ఆనంద్, జ్యోతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లపై ఆహార భద్రత శాఖ దాడులు

నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.50 వేల వరకు జరిమానా...

ప్రజాశక్తి - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని హోటల్స్, ఐస్క్రీమ్ సెంటర్లపై ఆహారభద్ర శాఖ అధి కారుల్ని నర్మద, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని క్రాస్ రోడ్డు వద్ద గల మామాస్ హోటల్, టీచర్స్ కాలనీ దగ్గర గ్రాండ్ ఐస్ క్రీమ్ బేకరీ సెంటర్, దక్షిణపు వీధిలోని వినాయక, ఫుడ్ అండ్ 'ఎన్ ' తూర్పు వీధిలోని లస్సి సెంటర్ లను పరిశీలించి ఆహార భద్రత నిబంధనలు పాటించని హోటల్స్, ఐస్క్రీమ్ సెంటర్లపై రూ.50 వేల జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆహార భద్ర శాఖ అధికారిణి మాట్లాడుతూ మామాస్ హోటల్లో రెండు రోజులుగా మాంసపు నిల్వలు ఉన్నట్లు, ఆహారం చేసే ప్రాంతం శుభ్రంగా లేనట్లు, లేబర్ లైసెన్స్, హోటల్ నడిపేందుకు అనుమతి పత్రాలు లేవని తెలిపారు. గ్రాండ్ బేకరీలో అండర్ గ్రౌండ్‌లో తయారు చేస్తున్న రొట్టెలు నాణ్యత పరిమాణం తక్కువగా ఉన్నాయని, వాటికి వాడే రంగులు మోతాదులు తగ్గించమని యాజమాన్యానికి తెలిపినట్లు అన్నారు. ఈ బేకరీకి లైసెన్సులు కూడా లేకపోవడంతో జరి మానా విధించినట్లు తెలియజేశారు. భోజనశాలలను నిర్వ హించే నిర్వాకులు ఆహార భద్ర శాఖ నుండి అనుమతి పత్రాలను, మున్సిపాలిటీ నుండి లేబర్ లైసెన్స్ అను మతులతో నిర్వహించాలన్నారు. కొంతమంది ఆహారం తయారు చేసే విధానాన్ని నేర్చుకునేందుకు ఉపయోగపడే సర్టిఫికెట్‌ను గుర్తు తెలియని అనుమతులేని కంపెనీ దగ్గర సర్టిఫికెట్లు తీసుకుని భోజనశాల నడిపే అనుమతి పత్రాలు అంటూ చూపించడం దారుణమన్నారు. జరిమానా విధించిన భోజనశాల యజమానులు ప్రభుత్వ నిబంధనలతో నడుపుకోవాలని అలా నడుపుకోకపోతే, తీరు మారకపోతే జరిమానాలతో పాటు శిక్ష విధించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సాని టరీ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆ ఏరియాలో సచివాలయ అడ్మిన్లు పాల్గొన్నారు.

పౌరహక్కుల గురించి అందరూ తెలుసుకోవాలి

ప్రజాశక్తి -పెళ్లకూరు: మండలంలోని శిరసంబేడు గ్రామ గిరిజన కాలనీలో శుక్రవారం మండల తహశీల్దార్ ఎస్. రామయ్య ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందులో పౌర హక్కుల గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత మీకు ఎంతైనా ఉందని, ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకోవడం ద్వారా మీకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని, ఎక్కడైనా కులం పేరుతో దూషించడం, దేవాలయాలకు ప్రవేశాన్ని నిషేధించడం, త్రాగునీటి ప్రాంతాలు ,ఇతర ఇతర ప్రాంతాలలో వర్గ వైశ్యామ్యాలు చూపడం, వెట్టి చాకిరి చేయించుకునుట, మొదలైన విషయాల్లో ఏవైనా సమస్యలు మీకు ఎదురైతే మా దష్టికి తీసుకువచ్చిన వెంటనే సత్వర పరిష్కారం తోపాటు దానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన వివరించారు. దానికి సంబంధించిన ఏ ఏ సెక్షన్లో ఎంత కఠినమైన శిక్షలు ఉంటాయో వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్సై కష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, ఎలక్ట్రిసిటీ ఏఈ అంజత్ ఖాన్ ,పంచాయితీ కార్యదర్శి వసంత కుమార్, వీఆర్వో మొబీనా, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ

ప్రజాశక్తి- దొరవారిసత్రం : వైద్య సిబ్బంది వైద్యశాలలో సమయపాలన పాటించాలని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యం అందించాలని, అలా జరగకుండా రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు. వైద్యశాల అభివృద్ధికి 1.75 లక్షలు నిధులను మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నిధులతో వైద్యశాలకు అవసరమైన పరికరాలను, కొనుగోలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది యూనిఫారం ధరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి, ఎంపీడీవో సింగయ్య,వైద్య సిబ్బంది డాక్టర్ చైతన్య, పళని రాజు, తదితరులు ఉన్నారు.

రైతులకు పగటిపూటే 9 గంటల విద్యుత్

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కేవీబీపురం: జగనన్న ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. ప్రతి ఇంటి గడప తొక్కుతానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. కాళంగి గ్రామంలో శుక్ర వారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ అందుతున్నాయా లేదని ఆరా తీశారు. ప్రజల నుండి వస్తున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, రాష్ట్ర హిస్టరీ అకడమిక్ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, జడ్పిటిసి మూర్తి మునెమ్మ, సుబ్బయ్య, వైస్ ఎంపీపీ డేరాల శ్రీనివాసులు, సరస్వతి రమేష్, ఎంపీటీసీ పుష్ప, ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ లక్ష్మీపతి, ఎస్ఐ సునీల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు వైద్యులకు థాయిలాండ్ ఆహ్వానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: థాయ్ ట్రెడిషనల్ మెడిసిన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్స్, అండర్ ది గవర్నమెంట్ ఆఫ్ థాయిలాండ్ వారి ఆహ్వానం మేరకు జూన్ 28న ఇండియా నుంచి ఆరు మంది వైద్యులు ఇందులో పాల్గొన్నారు. అందులో పుత్తూరు మున్సిపాలిటీ బొజ్జానత్తం గ్రామం నుంచి చంద్రశేఖర్ రాజుకు ఈ అవకాశం లభించింది. చంద్రశేఖర్ రాజు వైద్య విధానాల గురించి ప్రచురితమైన ఆర్టికల్ ను ప్రశంసించారు.

అల్లూరు ఆదిశేషారెడ్డి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ స్టేడియంలో అల్లూరు ఆదిశేషారెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రోటరీ స్పోర్ట్స్ మీట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ స్టేడియంలో దాత అల్లూరు ఆదిశేషారెడ్డి 106వ జయంతి సందర్భంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, డాక్టర్ జనార్ధన్‌రెడ్డి హాజరయ్యారు. వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, మంచి కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు కిరణ్ చక్రవర్తి, క్లబ్ ప్రతినిధులు మునిగిరీష్, దశరథరామిరెడ్డి, రవికుమార్,పీవీ క్రిష్ణయ్య , గోపాల్ యాదవ్ , సాయి, సురేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతా వారోత్సవాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - తిరుచానూరు

రైతులకు పగటిపూటే 9 గంటల విద్యుత్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా ఇస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. ప్రతి ఏటా నిర్వహించే విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంత్రి మాట్లాడుతూ జూన్ నెలలో విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సిఎం జగన్ ఆదేశాల మేరకు విద్యుత్‌ను అందించామన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు విద్యుత్ అంతరాయాలపై అనవసర ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఎల్లో మీడియా ప్రతిపక్షాలకు వంత పాడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. సుగర్ ఫ్యాక్టరీ సమర్థవంతంగా నిర్వహించలేనపుడు ఆ స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ఏర్పాటుకు సిఎం హామీ ఇచ్చారన్నారు. సిఎం ఆదేశాల మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కోసం 32 కోట్ల బకాయిలు త్వరలో చెల్లిస్తామన్నారు. చిత్తూరు విజయ డెయిరీకి 12 కోట్ల బకాయిలు ఉన్నాయని, త్వరలోనే వాటిని చెల్లిస్తామన్నారు. 4న సిఎం జగన్మోహన్‌రెడ్డి విజయ డెయిరీని అమూల్ సంస్థకు అప్పగించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే పాడి రైతులకు ఐదు నుంచి పది రూపాయలు పెరిగిందన్నారు. అమూల్ రాకతో చిత్తూరు జిల్లాతో పాటు పక్క జిల్లా పాడి రైతులకు లీటర్‌కు పది రూపాయలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం జగన్ నెరవేరుస్తున్నారన్నారు.

ఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అభినందనీయం : సిఎండి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ జనరల్ మేనేజర్లుగా ఉద్యోగ విరమణ చేసిన జి. సత్యనారాయణ, యం. రవిల సేవలు అభినందనీయమని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు నియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. పదవీ విరమణ అనేది వయసుకే కానీ మనసుకు కాదని, వారు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. జిఎం హోదాలో పదవీ పదవీ విరమణ పొందిన జి. సత్యనారాయణ, యం. రవిలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా సంస్థ పరిధిలోని ఐదు సర్కిళ్ళలో శుక్రవారం పదవీ విరమణ పొందిన 64 మంది ఉద్యోగులకు సిఎండి సంతోష రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు వి ఎన్ బాబు, ఎన్ వి ఎస్ సుబ్బరాజు, చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎస్ వరకుమార్, వై లక్ష్మీ నరసయ్య, కె ఆర్ ఎస్ ధర్మజ్ఞాని, కే గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఏ. రాధా జయశ్రీ,, జనరల్ మేనేజర్లు గోపాలకష్ణ, వి ఆర్ కె రాజు, రామచంద్ర రావు, ఆదిశేషయ్య, పద్మ, శోభ వాలెంటీనా, రమణాదేవి, సురేంద్ర, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో రూ.2,34,820 ఆదాయం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వాహనాల వేలంలో రూ. 2,34,820 లు ఆదాయం వచ్చినట్టు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాల వేలం నిర్వహించారు. ఇందులో మూడు ద్విచక్రవాహనాలు, రెండు కార్లు వేలం వేయగా రూ. 2,34,820లు ఆదాయం వచ్చిందని, ఈ నగదును ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగిందని తెలిపారు. వేలంలో సిఐ నాగరాజు రావు, ఎస్ఐ రాంభూపాల్, ఏఎస్ఐ మల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ గజేంద్ర పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం అన్నెమ్మగారిపల్లి పంచాయతీ టీఎంగొల్లపల్లి గ్రామానికి చెందిన దళితవాడలో గత మూడు రోజులుగా బోరు మోటారు కేబుల్ వైర్ కాలిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. సర్పంచ్ వనజమ్మ స్పందించి వెంటనే బోరులోని మోటారు పైపులు కేబుల్ బయటకు తీసి సమస్యను గుర్తించి కొత్త కేబుల్ ఏర్పాటు చేసి తాగునీటిని పునరుద్ధరించారు. దాదాపు 30కుటుంబాల వారు తాగునీటి సమస్య పరిష్కారమైనందుకు సర్పంచ్‌కు కతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లలిత, వైసిపి నాయకులు రమణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నేడు పంచాయతీలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి- గంగవరం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నేడు గంగవరం మండలంలోని కీలపట్ల, గండ్రాజుపల్లి-1 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించనున్నట్లు గంగవరం ఎంపీడీవో తాజ్ మస్రూర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, ఆదాయం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రము, మ్యుటేషన్, ట్రాన్సాక్షన్లు, ఆధార్, రేషన్ కార్డులు విభజన డాక్యుమెంట్లను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసేవలు పూర్తిగా ఉచితమని ప్రజలు ఈసదవకాశాన్ని వినియోగించుకొని తమకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను క్యాంపులో పొందాలని తెలిపారు.